తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice
వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

22-07-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 164

PUBLISHED FROM HYDERABAD  పేజీలు-8  వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు
స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575


# ఒంటరి పోరాటం ఒడ్డుకు చేర్చేనా..?!

- దగాపడ్డ ఆర్టీసియన్ల డిమాండ్లు నెరవేరేనా?
- కార్మిక సంఘాల మద్దతు లేని ధర్నాపై అనుమానాలు
- నేడు టీజీఎస్పీడీసీఎల్ ముట్టడికి ఆర్టిసియన్ జేఏసీ పిలుపు
- విద్యుత్ సంస్థల్లో 20 వేల మంది ఆర్టీసియన్ల డిమాండ్లపై నేడు మహాధర్నా
- రెగ్యులర్ ఉద్యోగుల (పవర్ జేఏసీ) మద్దతు లేకుండానే ఒంటరిగా బరిలోకి
- గతంలో సమ్మె విరమించినా నెరవేరని హామీలు..
- జేఏసీ నాయకుల మధ్య అంతర్గత ఆధిపత్య పోరు
- సమ్మెకు వెళ్తే గత తరహాలోనే డిస్మిస్ వేటు పడుతుందనే భయంలో ఆర్టీసియన్లు
- ధర్నాకు దూరంగా ఉండే ఆలోచనలో పలు జిల్లాల కార్మికులు


SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LTD.
( A Govt. of Telangana Undertaking)
(Formerly Central Power Distribution Company of Andhra Pradesh Ltd.)
Corporate Office, 6-1-50, Mint Compound :: Hyderabad-04
(Telangana State, India)
CIN U40109TG2000SGC034116, Website:WWW.tgsouthernpower.org

Memo.No.JS(IR&L)/GM(IR&L)/AS(IR&Reg)/PO(IR&Reg)/823-J/25, Dt:21.07.2026.

Sub:- TGSPDCL – IR & Regulations – Notice dt.15.07.2026 of Telangana Vidyut Artisan Employees Joint Action Committee (TVAEJAC) – Dharna in front of TGSPDCL Corporate Office on 22.07.2026 – Instructions - Issued.

Ref:- 1. G.O.Rt.No.02 Energy (HR.A1) Dept, Dt.09.02.2026, issued by Government of Telangana.
2. Endt.No.JS(IR&L)/GM(IR&L)/AS(IR&Reg)/PO(IR&Reg)/ 1602-J/2006, Dt.07.04.2026.
3. Notice, Dt.15.07.2026 received from Telangana Vidyut Artisan Employees Joint Action Committee (TVAEJAC).

-oo0oo-

In the reference 1st cited, the Govt. of Telangana in exercise of the Power conferred by the Sub-sections (1) & (3) of Section 3 of the Telangana Essential Services Maintenance Act 1971 (Act 20 of 1971) prohibiting strikes in all services under the TG Power Utilities for a period of 6 months w.e.f. 25.02.2026 to 24.08.2026. These orders were endorsed to all the Functional Heads of TGSPDCL vide reference 2nd cited.

2. In the reference 3rd cited, the Telangana Vidyuth Artisan Employees Joint Action Committee (TVAEJAC) has decided to organize a Dharna **22.07.2026** in front of TGSPDCL Corporate Office for resolving their demands (copy enclosed).

3. Therefore, all the Functional Heads of TGSPDCL are hereby directed to inform all the Artisans working under their control, not to participate in strike 22.07.2026 called by TVAEJAC, in view of Prohibition of Strikes in force and as per the Statutory prohibition, appropriate action will be initiated against the errant(s).

**Encl:** As above.

JITESH V. PATIL, I.A.S.,
CHAIRMAN & MANAGING DIRECTOR

To

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణలోని విద్యుత్ పంపిణీ సంస్థల్లో (డిస్కమ్‌లలో) పనిచేస్తున్న 20 వేలకు పైగా ఆర్టీసియన్ల సమస్యలు, డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఆర్టీసియన్ జేఏసీ నేడు టిజిఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముందు మహాధర్నాకు పిలుపునిచ్చింది. అయితే, ఈ పోరాటం ఒడ్డుకు చేరుతుందా లేదా మొదటికే మోసం వస్తుందా అనేది ఇప్పుడు విద్యుత్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. సంస్థలోని ప్రధాన రెగ్యులర్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ల మద్దతు లేకుండానే ఆర్టీసియన్ల నేతలు ఒంటరిగా ఈ పోరాటానికి దిగడమే ఇందుకు ప్రధాన కారణం. ప్రభుత్వం విడగొట్టి పాలించే వ్యూహంలో ఉన్నప్పుడు, అందరినీ కలుపుకుని ఉమ్మడిగా పోరాడాల్సిన సమయంలో విడిగా ధర్నా చేయడం

మిగతా 2వ పేజీలో..










# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటాం

- వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాల్లో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి
- పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ట పరచాలి
- నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వర్షాభావ పరిస్థితులపై సదస్సు

3

## వాస్తవాలతోనే చర్చలు జరగాలి: ప్రధాని మోడీ

- వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని సందేశం
- దేశ ప్రయోజనాలే చర్చలకు కేంద్రబిందువుగా ఉండాలని సూచన
- అభివృద్ధి, సాంకేతిక పురోగతిని ప్రస్తావించిన ప్రధాని
- కీలక బిల్లులపై చర్చలకు ప్రభుత్వం సిద్ధం

2



## మోదీ నివాసం ముట్టడికి కాంగ్రెస్ యత్నం..

- రాహుల్ సహా నేతల అరెస్టు
- విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో ఉద్రిక్తత
- ప్రధాని నివాసం వైపు కాంగ్రెస్ నేతల కవాతు
- ఐదు డిమాండ్లతో కేంద్రాన్ని నిలదీసిన రాహుల్
- చర్చలు విఫలం.. మూడున్నర గంటల ధర్నా
- రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

2





## రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించాలి

2

- ఎల్‌నినోతో వర్షాభావంపై అధికారులతో చర్చలు
- కార్యాచరణతో ముందుకు సాగాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశం



## హైదరాబాద్‌పై కాంగ్రెస్ మార్క్ దోపిడీ

- క్యూర్ చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలపై భారం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 21, సిరి న్యూస్ :**

హైదరాబాద్ నగరంపై, పేద, మధ్యతరగతి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుల భారం, డిపాజిట్ల పేరుతో నిలువుదోపిడీకి తెరతీసిందని బీజేపీ రాష్ట్ర

మిగతా 3వ పేజీలో..

## ఉమ్మడి ఖమ్మంకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం

- గిరిజన కుటుంబాల ఆదాయం పెరగాలి
- అప్పుడే పిల్లల భవిష్యత్తు ఉజ్వలం
- మరో 10 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తే పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు
- ఆయిల్ పామ్ సాగు రైతుల ఆర్థిక స్థిరత్వానికి పునాది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

3




## సిక్కింలో ఘోర విషాదం

- నిర్మాణంలో ఉన్న సొరంగంపై విరిగిపడ్డ కొండచరియలు
- పదిమంది కార్మికుల దుర్మరణం

2



## జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

- కొండ చరియలు విరిగి పడి పలువురు గల్లంతు
- వరదలతో ఇప్పటికే పలువురు మృతి

3





## హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

- గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన
- రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,జూలై 21, సిరి న్యూస్:**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా సామాన్య ప్రజలు ప్రవేశించే

మిగతా 2వ పేజీలో..




# హైకోర్టులో హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

**మొదటిపేజీ తరువాయి**

గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా.. కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది.




# రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించాలి

**రంగారెడ్డి,జూలై21, సిరి న్యూస్:**

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉన్నందున రైతులను పండ్ల తోటలు, అరుతడి పంటల వైపు మళ్లించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తీవ్రత ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతులను తక్కువ నీరు అవసరమయ్యే పంటలు, పండ్ల తోటలు, అరుతడి పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఈ దిశగా వ్యవసాయ, ఉద్యాన అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ, పాడి పరిశ్రమలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎల్‌నినో బారిన ప్రజలు పడకుండా చూసే బాధ్యత పూర్తిగా జిల్లా యంత్రాంగంపైనే ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలని, అవసరమైన చోట నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.కార్యక్రమం చివరలో వర్షపు నీటి సంరక్షణ కు సంబందించిన తెలంగాణ జలసిరి పోస్టర్ విడదల చేశారు. ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, శంకర్, కాలే యాదయ్య ఇంకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వివిధ విభగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సిక్కింలో ఘోర విషాదం

**గ్యాంగ్‌టక్,జూలై 21, సిరి న్యూస్:**



సిక్కింలో ఘోర విషాదం చోటుచేసుకుంది. దక్షిణ సిక్కింలోని సమర్‌దుంగ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సొరంగం వద్ద కొండచరియలు విరిగిపడటంతో ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు పదిమంది మృతిచెందారు. వారి మృత దేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. మరో 20 మందికిపైగా కార్మికులు శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను నామ్చి జిల్లా కలెక్టర్ అనుప తమ్లింగ్ వెల్లడించారు. సోమవారం తీస్తా స్టేజ్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగంలో ఈ ప్రమాదం జరిగింది. పటేల్ ఇంజినీరింగ్ సంస్థ నిర్మాణ పనులు నిర్వహిస్తుండగా, సొరంగం లోపల అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడి మార్గం పూర్తిగా మూసుకుపోయింది. అదే సమయంలో థేన్ గ్యాస్ లీక్ కావడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఘటన అనంతరం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, సిక్కిం పోలీసులు, అగ్నిమాపక, అత్యవసర సేవల బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. అయితే సొరంగంలో థేన్ గ్యాస్ స్థాయిలు అధికంగా ఉండటంతో రక్షణ సిబ్బంది లోపలికి వెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదనంగా ఎన్‌హెచ్‌పీసీకి చెందిన ఆరుగురు సిబ్బంది కూడా లోపలే ఉన్నట్లు సమాచారం. సొరంగంలోకి ప్రవేశించిన తొలి సహాయక బృంద సభ్యులు థేన్ ప్రభావంతో శ్వాస తీసుకోవడంలో పలు సమస్యలను ఎదుర్కొన్నారు. వారిని వెంటనే బయటకు తీసుకువచ్చి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# ఒంటరి పోరాటం ఒడ్డుకు చేర్చేనా..?!

**మొదటిపేజీ తరువాయి**






SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LTD.
( A Govt. of Telangana Undertaking)
(Formerly Central Power Distribution Company of Andhra Pradesh Ltd.)
Corporate Office, 6-1-50, Mint Compound :: Hyderabad-04
(Telangana State, India)
CIN U40109TG2000SGC034116, Website:WWW.tgsouthernpower.org

emo.No.JS(IR&L)/GM(IR&L)/AS(IR&Reg)/PO(IR&Reg)/823-J/25, Dt:21.07.2026.

Sub:- TGSPDCL – IR & Regulations – Notice dt.15.07.2026 of Telangana Vidyut Artisan Employees Joint Action Committee (TVAEJAC) – Dharna in front of TGSPDCL Corporate Office on 22.07.2026 – Instructions - Issued.

Ref:- 1. G.O.Rt.No.02 Energy (HR.A1) Dept, Dt.09.02.2026, issued by Government of Telangana.
2. Endt.No.JS(IR&L)/GM(IR&L)/AS(IR&Reg)/PO(IR&Reg)/1602-J/2006, Dt.07.04.2026.
3. Notice, Dt.15.07.2026 received from Telangana Vidyut Artisan Employees Joint Action Committee (TVAEJAC).

-oo0oo-

In the reference 1st cited, the Govt. of Telangana in exercise of the Power nferred by the Sub-sections (1) & (3) of Section 3 of the Telangana Essential rvices Maintenance Act 1971 (Act 20 of 1971) prohibiting strikes in all services ider the TG Power Utilities for a period of 6 months w.e.f. 25.02.2026 to 24.08.2026. iese orders were endorsed to all the Functional Heads of TGSPDCL vide reference 2nd ed.

In the reference 3rd cited, the Telangana Vidyuth Artisan Employees Joint tion Committee (TVAEJAC) has decided to organize a Dharna **22.07.2026** in front TGSPDCL Corporate Office for resolving their demands (copy enclosed).

Therefore, all the Functional Heads of TGSPDCL are hereby directed to inform the Artisans working under their control, not to participate in strike 22.07.2026 lled by TVAEJAC, in view of Prohibition of Strikes in force and as per the Statutory ohibition, appropriate action will be initiated against the errant(s).

ncl: As above.

JITESH V. PATIL, I.A.S.,
CHAIRMAN & MANAGING DIRECTOR

వల్ల ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాగలుగుతారనేది వేయి డాలర్ల ప్రశ్నగా మారింది.

**అప్పుడు కలిసి.. ఇప్పుడు విడిగా ఎందుకు?**

మూడు నెలల క్రితం విద్యుత్ శాఖలోని ప్రధాన కార్మిక సంఘాల మద్దతుతో తమ డిమాండ్ల సాధనకై ఆర్టీసియన్ జేఏసీ సమ్మె ప్రారంభించింది. అప్పట్లో రెగ్యులర్ ఉద్యోగులు ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ఆర్టీసియన్లకు పరోక్షంగా మద్దతుగా నిలిచారు. అయితే, బేషరతుగా సమ్మె విరమిస్తేనే డిమాండ్ల పరిష్కారంపై ఆలోచిస్తామని ప్రభుత్వం స్పష్టం చేయడంతో, ఆ విషయాన్ని పవర్ జేఏసీ నేతలు ఆర్టీసియన్ నాయకులకు వివరించారు. కానీ ఆధిపత్య పట్టింపుల వల్ల పవర్ జేఏసీ మాట వినని ఆర్టీసియన్ నేతలు, ఆ తర్వాత నేరుగా ఉప ముఖ్యమంత్రిని కలిసి బేషరతుగా సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. నాటి సమ్మె విరమణ సమయంలో సానుకూలంగా స్పందిస్తామని చెప్పిన పాలకుల నుండి గత మూడు నెలలుగా ఎలాంటి స్పందన లేదు. కనీసం మధ్యవర్తిత్వం వహించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరాం లాంటి నేతలు కానీ, ఉప ముఖ్యమంత్రి కానీ అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడంతో ఆర్టీసియన్లు దగాపడ్డామనే ఆవేదనలో ఉన్నారు.

**ఆర్టీసియన్ జేఏసీలో ఆధిపత్య పోరు..**

రాష్ట్రంలోని రెండు డిస్కమ్‌ల పరిధిలో ఉన్న 20 వేల మంది ఆర్టీసియన్ల సమస్యలు ఇప్పుడు జేఏసీ నాయకుల స్వార్థ రాజకీయాలకు, ఆధిపత్య పోరుకు నిలయంగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో పవర్ జేఏసీ నేతలు అండగా ఉంటామని చెప్పినా వినకపోవడానికి కారణం.. తమ ఉనికి ఎక్కడ కోల్పోతామోనన్న భయమేనని తెలుస్తోంది. ప్రభుత్వం మోసం చేసిందని గ్రహించిన ఇప్పటికైనా అందరినీ కలుపుకుని పోరాడాల్సింది పోయి, మళ్లీ స్వతహాగానే ఒంటరి పోరాటానికి పిలుపునివ్వడం వెనుక కేవలం ఆర్టీసియన్ నాయకుల స్వయంకృతాపరాధమే ఉందనే ప్రచారం సాగుతోంది. సమస్యల పరిష్కారం కంటే నేతల మధ్య ఉన్న అంతర్గత గ్రూపు రాజకీయాలే ఈ పరిస్థితికి మూలకారణంగా కనిపిస్తున్నాయి.

**2018 నాటి పోరాటం..**

**అనర్హుల అక్రమ నమోదు**

గతంలో కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ కోసం 2018లో వరంగల్ వేదికగా ట్రేడ్ యూనియన్లు 50 వేల మందితో భారీ సభ నిర్వహించాయి. దాని ప్రభావంతోనే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 23 వేల మందిని ఆర్టీసియన్లుగా క్రమబద్ధీకరించారు. అయితే, ఆ సమయంలో సంస్థతో ఎలాంటి సంబంధం లేని, అసలు లేని సబ్ స్టేషన్లలో పనిచేసినట్లు, ఈపీఎఫ్/ఈఎస్ఐ రికార్డులు కూడా లేని దాదాపు 2 వేల మంది నాన్‌వర్కింగ్ వ్యక్తులను అప్పటి అధికారుల సహకారంతో అక్రమంగా ఆర్టీసియన్లుగా చేర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై ప్రస్తుత ప్రభుత్వం విచారణ కమిటీ వేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో సమ్మె చేసినప్పుడు 250 మందిని డిస్మిస్ చేయగా, ట్రేడ్ యూనియన్ల చొరవతోనే సిఎండి ప్రభాకర్ రావు వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకున్నారు.

**మహాధర్నాపై సర్వత్రా ఆందోళన!**

ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను ఆర్టీసియన్లుగా మార్చడమే నిబంధనలకు విరుద్ధమనే భావనతో ఉంది. ఇటువంటి సున్నితమైన సమయంలో సరైన దిశానిర్దేశం లేకుండా సమ్మెలు, ధర్నాలకు దిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే ప్రమాదం ఉంది. మరోవైపు జిల్లాల నుండి కార్మికులు ఈ ధర్నాకు రావడానికి విముఖత చూపుతున్నట్లు సమాచారం. 'నాయకుల ఆధిపత్య పోరు కోసం మమ్మల్ని బలిపశువులను చేస్తారా?' అని క్షేత్రస్థాయి ఆర్టీసియన్లు ప్రశ్నిస్తుండటంతో జేఏసీ నేతలు తీవ్ర అయోమయంలో పడ్డారు. ఏది ఏమైనప్పటికీ, కార్మిక సంఘాల మద్దతు లేని ఈ ఒంటరి సమరం ఆర్టీసియన్ల భవిష్యత్తును ఏ తీరానికి చేరుస్తుందో వేచి చూడాలి.

**ధర్నాలో పాల్గొంటే చర్యలు తప్పవు: టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ**

విద్యుత్ సంస్థల్లో సమ్మె, ధర్నా లు నిషేధంలో ఉన్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ ఉత్తర్వులు జారీచేశారు. ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఆగస్టు 24వ తేదీ వరకు నిరసనలపై నిషేధం ఉందని అయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనం కోసం పనిచేసే విద్యుత్ శాఖలో నిషేదాజ్ఞలు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. ఈ మేరకు ధర్నాలో పాల్గొనకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# మోదీ నివాసం ముట్టడికి కాంగ్రెస్ యత్నం..

- రాహుల్ సహా నేతల అరెస్టు
- విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో ఉద్రిక్తత
- ప్రధాని నివాసం వైపు కాంగ్రెస్ నేతల కవాతు
- ఐదు డిమాండ్లతో కేంద్రాన్ని నిలదీసిన రాహుల్
- చర్చలు విఫలం.. మూడున్నర గంటల ధర్నా
- రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ, జూలై 21, సిరి న్యూస్:**

విద్యార్థుల నిరసనలు, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ కాంగ్రెస్ అగ్రనేతలు ప్రధాని నివాసం ముట్టడికి యత్నించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో మంగళవారం లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని అధికారిక నివాసం వైపు కవాతు చేపట్టారు. అయితే, భారీ భద్రతా ఏర్పాట్లతో పోలీసులు వారిని ముందుగానే అడ్డుకోవడంతో రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి ధర్నా చేపట్టారు.

ధర్నా సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ధర్నా కొనసాగుతుండగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ధర్నాను విరమించాలని కోరుతూ, పార్లమెంట్‌లో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే రాహుల్ గాంధీ కేంద్రం ముందు ఐదు డిమాండ్లు ఉంచారు. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, బాధిత విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించి పారదర్శకంగా మళ్లీ నీట్ పరీక్ష నిర్వహించాలని, పార్లమెంట్‌లో ప్రధాని సమక్షంలో ప్రత్యేక చర్చ చేపట్టాలని, భవిష్యత్తులో ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కఠిన జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమేనని తెలిపినా, మంత్రుల రాజీనామాల అంశాన్ని అంగీకరించలేదు. ప్రభుత్వం నుంచి రాతపూర్వక హామీ ఇచ్చే వరకు వెనక్కి తగ్గబోమని రాహుల్ గాంధీ స్పష్టం చేయడంతో చర్చలు ఫలించలేదు. దీంతో కాంగ్రెస్ నేతలు దాదాపు మూడున్నర గంటల పాటు ధర్నాను కొనసాగించారు. అనంతరం భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేడా, చరణ్‌జిత్ సింగ్ చన్నీ, కన్హయ్య కుమార్‌తో పాటు పలువురు ఎంపీలు, సీనియర్ నేతలను అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాల్లో తరలించారు.



అరెస్టు సమయంలో కూడా కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని నివాసం ముట్టడి యత్నం అరెస్టులతో ముగిసినప్పటికీ, నీట్ వ్యవహారం, విద్యార్థుల నిరసనల అంశంపై పార్లమెంట్‌లోనూ, దేశవ్యాప్తంగా కూడా రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# వాస్తవాలతోనే చర్చలు జరగాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూలై 20, సిరి న్యూస్:**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు, రాజకీయ పార్టీలకు కీలక సందేశం ఇచ్చారు. ఈ సమావేశాలు దేశానికి అత్యంత ఫలవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, పార్లమెంట్‌లో చర్చలు తర్కం, వాస్తవాల ఆధారంగా జరగాలని సూచించారు. వాదనలు, వాస్తవాలు ఉన్నచోట అనవసర రాద్ధాంతానికి తావులేదని, వాస్తవాలు బలంగా ఉంటే గొంతు పెంచాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు.

**దేశాభివృద్ధిపై ప్రధాని ప్రస్తావన**

పార్లమెంట్ సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రధాని, రుతుపవనాలు రైతులకు ఎంత ముఖ్యమో వర్షాకాల సమావేశాలు కూడా దేశానికి అంతే ప్రయోజనకరంగా ఉండాలని ఆకాంక్షించారు. గత నెలలో అంతరిక్షం, సాంకేతికత, పరిశ్రమల రంగాల్లో భారత్ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ, భారత యువత సామర్థ్యం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఒక భారతీయ యువత నేతృత్వంలోని స్టార్టప్ అంతరిక్ష రంగంలో కీలక విజయాన్ని నమోదు చేయడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

**అభివృద్ధి ప్రాజెక్టులపై వివరాలు**

రాజస్థాన్‌లో భారీ చమురు శుద్ధి కర్మాగారాన్ని దేశానికి అంకితం చేసినట్లు ప్రధాని గుర్తు చేశారు. అలాగే దేశంలోని మూడో సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం, గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే రైలు సేవల ఆరంభం వంటి ప్రాజెక్టులు భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ రైలు సాంకేతికతను అమలు చేస్తున్న కొద్ది దేశాల్లో భారత్ కూడా చేరడం గర్వకారణమని అన్నారు.

**పార్లమెంట్‌లో కీలక బిల్లులు**

ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఆదాయపు పన్ను సవరణ బిల్లు 2026, సుప్రీం కోర్టు సవరణ బిల్లు 2026, జాతీయ గౌరవానికి అవమానాల నివారణ సవరణ బిల్లు 2026, జననమరణాల నమోదు సవరణ బిల్లు 2026, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సవరణ బిల్లు 2026, విదేశీ విరాళాల సవరణ బిల్లు 2026, డెవలప్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ బిల్లు 2025 వంటి ప్రతిపాదనలను సభ ముందుకు తీసుకురానుంది. పరిపాలనా సంస్కరణలు, న్యాయవ్యవస్థ బలోపేతం, విద్యా రంగ అభివృద్ధి, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ బిల్లులు దృష్టి సారించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

**19 సమావేశాల్లో కీలక చర్చలు**

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు 25 రోజులపాటు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ వ్యవధిలో మొత్తం 19 సమావేశాలు నిర్వహించనున్నారు. జాతీయ ప్రాధాన్యం



కలిగిన అంశాలపై చర్చలు, కీలక నిర్ణయాలు ఈ సమావేశాల్లో జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సమస్యలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా చర్చించి ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షించారు.

# ఉమ్మడి ఖమ్మంకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం

**దమ్మపేట/ ములకలపల్లి, జూలై 21, సిరి న్యూస్ :**



ములకలపల్లి మండలంలో మంగళవారం నిర్వహించిన ఆయిల్ పామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనంలో వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, నీటి సంరక్షణ, గోదావరి జలాల వినియోగం తదితర అంశాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు.మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులకు రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య వంటి మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు, ప్రతి మండలంలో గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. గిరిజన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఉన్నతాధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, అడవి జంతువులు గ్రామాల్లోకి వస్తున్నాయని పేర్కొన్నారు. మర్రి, వెదురు, చింత వంటి స్థానిక జాతుల మొక్కలను విస్తృతంగా నాటి అడవులను పరిరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఇప్పటికే 35 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కూడా సాధారణం కంటే 20 నుంచి 30 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున బోర్లపై ఆధారపడి వరి సాగు చేయకుండా తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.పెసర, మినుము, కంది, అలసంద వంటి అపరాల సాగును విస్తరించాలని కోరారు. పత్తి సాగు చేసే రైతులు ప్రతి నాలుగు లేదా ఆరు వరుసలకు ఒక వరుస కందిని అంతర పంటగా సాగు చేస్తే అదనపు ఆదాయం లభించడంతో పాటు భూమి సారం పెరుగుతుందని తెలిపారు.

ములకలపల్లి మండలంలో ప్రస్తుతం 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, మరో 10 వేల ఎకరాల్లో సాగు విస్తరిస్తే వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామని మంత్రి ప్రకటించారు. పోడు భూముల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సౌర విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆయిల్ పామ్‌తో పాటు మునగ, పప్పుధాన్యాలను అంతర పంటలుగా సాగు చేస్తే అదనపు ఆదాయం లభించడంతో పాటు భూమి సారం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచ మార్కెట్లో మునగ ఆకుకు మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ఆదాయాన్ని పెంచే పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు గిరిజన గ్రామాల్లో ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గిరిజన కుటుంబాల ఆదాయం పెరిగితేనే వారి పిల్లల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని చెప్పారు. గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టడం నేటి అవసరమని , ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి రైతు తన పొలంలో ఫామ్ పాండ్ నిర్మించుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. దీంతో భూగర్భ జలాలు పెరిగి భవిష్యత్తులో వ్యవసాయానికి ఉపయోగపడతాయని తెలిపారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే సీతారామ ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపనున్నామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి రైతులు సహకరిస్తే పనులు వేగంగా పూర్తిచేసి ప్రతి రైతు పొలానికి గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందించడమే తన జీవిత లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వర్షపాతం గణనీయంగా తగ్గిందని, సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, విద్యుత్, పశుసంవర్ధక, మిషన్ భగీరథ తదితర శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 90 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, ఈ ఏడాది కొత్తగా 15 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. వరికి బదులుగా మొక్కజొన్న, మిర్చి, ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.ఆయిల్ పామ్ నాలుగో సంవత్సరం నుంచి దిగుబడిని ఇవ్వడం ప్రారంభించినప్పటికీ, సుమారు 30 సంవత్సరాల పాటు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని కలెక్టర్ వివరించారు.అనంతరం ఆత్మనిర్భర్ మిషన్ అపరాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కంది, మినుము విత్తనాలను 50 శాతం రాయితీపై అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు సమీప వ్యవసాయ అధికారులు లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటాం

**హైదరాబాద్, జూలై 21 (సిరి న్యూస్):**

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సవాళ్లను అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయం, పశుసంపద, తాగునీటి లభ్యత, జలవనరుల నిర్వహణ మరియు ప్రజారోగ్యం వంటి కీలక రంగాలపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సదస్సులో విద్యుత్ శాఖ అధికారులు ఎల్‌నినో నేపథ్యంలో ఎదురవుతున్న సవాళ్లు, తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగినప్పటికీ, వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంటును నిరంతరాయంగా అందించేందుకు అవసరమైన లోడ్ నిర్వహణ, సాంకేతిక అంశాలపై చర్చించారు. సదస్సు ముగింపులో అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన కార్యాచరణను పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులు, పశుపోషకులు మరియు సాధారణ ప్రజలకు నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ దివ్య దేవరాజన్ పలు రంగాల నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

**శ్రీనగర్, జూలై 21, సిరి న్యూస్:**



జమ్మూకశ్మీర్‌లో మేఘ విస్ఫోటం కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరీల్లో ఇప్పటికే 12 మంది మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. రోడ్లు, ఇళ్లుసహా పలు ప్రభుత్వ, ప్రైవేటు మౌలిక సదుపాయాలు చాలావరకు దెబ్బతిన్నాయి. దీంతో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం ఢిల్లీలో రాష్ట్ర హోదా కోసం తలపెట్టిన ఆందోళనను విరమించుకుని జమ్మూకు హుటాహుటిన బయల్దేరి వెళ్లారు. పూంఛ్ జిల్లాలోని సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో ఎక్కువ విధ్వంసం జరిగింది. ఇక్కడే అధికంగా 10 మరణాలు సంభవించాయి. 9 మృతదేహాలు లభ్యమైనప్పటికీ.. కనీసం 16 మృతి చెంది ఉండే అవకాశం ఉందని పూంఛ్ డిప్యూటీ కమిషనర్ అశోక్ కుమార్ శర్మ తెలిపారు.జమ్మూ కశ్మీర్‌లోని రియాస్ జిల్లాలో వర్షాలవల్ల మాతా వైష్ణోదేవి యాత్రను తాత్కాలికంగా నిలిపేశారు. సురన్‌కోట్ తెహసీల్ ప్రాంతంలో సంభవించిన మేఘ విస్ఫోటం మహమ్మద్ లతీఫ్ అనే ఒక వ్యక్తి జీవితంలో ఊహించనంత విషాదాన్ని నింపింది. భారీ వర్షం కారణంగా ఆయన తన వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో పార్క్ చేయడానికి బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి.. ఆయనకు చెందిన మూడంతస్తుల భవనం మట్టి, బురదలో కూరుకుపోయింది. దీంతో అందులోని 8 మంది కుటుంబసభ్యులు మరణించారు. లతీఫ్‌తో పాటు అతని పెద్ద కుమారుడు మాత్రమే బతికి బట్టకట్టారు. ప్రమాదం సమయంలో లతీఫ్ కుమారుడు జమ్మూలో ఉన్నారు.

**అసోంను ముంచెత్తిన వరదలు :**

**పదిమంది మృతి**

గౌహతి, జూలై 21:అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలతో నదులకు వరదనీరు పోటెత్తుతోంది. నేమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర, చెనిమారి (ఖోవాంగ్) వద్ద బుర్హిదిహింగ్, నాంగ్లాముఱాఘాట్ వద్ద దిసాంగ్, నుమాలిగఢ్ వద్ద ధన్‌సిరి (దక్షిణ), శివసాగర్ వద్ద దిఖౌ నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు వరదనీరు జనావాసాల్లోకి వచ్చింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు 19,100 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మరోవైపు, అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు చెరువులు, నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అధికారుల హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.



# పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తం

- **పూర్తిస్థాయి యుద్ధం చేస్తున్నామన్న ఇరాన్**

**టెహ్రాన్, జూలై 21, సిరి న్యూస్:**

అమెరికాఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. టీవల కొద్ది రోజులుగా అమెరికాఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.

**-ప్రపంచంలోని అమెరికాను**

**పౌరులు అప్రమత్తంగా ఉండాలి**

వాషింగ్టన్ :పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు వరల్డ్‌వైడ్ కాషన్ పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది. పశ్చిమాసియలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా ప్రయోజనాలు, పౌరులను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచించింది. అవసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది.



# హైదరాబాద్‌పై కాంగ్రెస్ మార్క్ దోపిడీ

**మొదటిపేజీ తరువాయి**

అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరుపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. 1955 నాటి మున్సిపల్ చట్టంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే క్యూర్ చట్టంలోని కీలక నిబంధనలు ప్రజలను పీల్చి పిప్పిచేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రీయ పన్ను విధానం లేకుండా, రిజిస్ట్రేషన్ వాల్యూ ఆధారంగా యేటా 5 శాతం వరకు పన్నులు పెంచేలా నిబంధనలు విధించడం ముమ్మాటికీ పన్నుల దోపిడీయేనని రామచందర్‌రావు విమర్శించారు. నీరు, సివరేజ్ సేవలను విడదీసి వేర్వేరు పన్నులు విధించడం ద్వారా ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని దెబ్బతీస్తూ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రపై స్పష్టత లేకుండా జవాబుదారీతనం లోపించిన ఈ చట్టాన్ని తాము అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తామని స్పష్టం చేశారు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా చట్టం తీసుకురావాలనుకోవడం సరికాదన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం మరొక ఆర్థిక దోపిడీ కార్యక్రమమని దుయ్యబట్టారు. 24 నియోజకవర్గాల్లో లక్షలాదిమంది అర్హులు ఉంటే 7,680 ఫ్లాట్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.100 రుసుముతోపాటు రూ.10వేల ఈఎండీ వసూలు చేయడం అత్యంత అన్యాయమన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పేదల నుంచి ప్రభుత్వం దాదాపు రూ.1,000 కోట్లు వసూలు చేయడానికి కుట్ర పన్నిందని, ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేరుతో చేసిన డిపాజిట్ల దోపిడీని గుర్తు చేస్తోందని విమర్శించారు. వైఎస్సార్ పాలనలో నిర్మించిన సద్భావన, అభిమాన్(జవహర్‌నగర్), పోచారం, చందానగర్, సహీరా(గాజులరామారం) టౌన్‌షిప్‌లతోపాటు కేసీఆర్ ప్రభుత్వంలో బోలక్‌పూర్, జవహర్‌నగర్‌లలో నిర్మించిన వందలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికీ ఖాళీగా పడి ఉన్నాయని గుర్తు చేశారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల అవకతవకలపై సీబీసీఐడీ విచారణ జరుపుతామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గిందన్నారు. ఇలా గతంలో కట్టిన ఇళ్లకు మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వకపోవడం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు.



కేంద్రం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' కింద ఇస్తున్న నిధులు, సబ్సిడీలను వాడుకుంటూ రూ.11 లక్షల ఇళ్లు ఇస్తున్నామంటూ కాంగ్రెస్ సర్కారు ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాటకానికి తెరతీసిందంటూ గతంలో నిర్మించిన ఇళ్లను వెంటనే ఉచితంగా అర్హులకు కేటాయించాలని, పాత ఇళ్లు పంపిణీ కాకపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**బీజేపీలో పలువురు ప్రముఖుల చేరిక**

తొలుత పార్టీ కార్యాలయంలో పలువురు ప్రముఖులు రామచందర్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సైనిక్‌పురికి చెందిన ప్రముఖ సేవా నిర్వాహకుడు జాయ్ మైఖేల్ డిసాజ్వా, ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన వ్యాపారి దినేష్ కుమార్, కూకట్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త శ్రావణ్‌కుమార్ సామల తదితరులున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు.

# సత్య సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ లో విజిలెన్స్ దాడులు

- 3029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం (75,749 బ్యాగులు) తక్కువగా ఉన్నట్లు గుర్తింపు.
- జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్



**మెదక్ జూలై, 21(సిరి న్యూస్)**

సత్యసాయి ఇండస్ట్రీస్ లో ఆకస్మికంగా విజిలెన్స్ దాడులు నిర్వహించారు. విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం, రామచంద్రాపురం, మెదక్ జిల్లా పౌర సరఫరల అధికారి, అసిస్టెంట్ పౌర సరఫరల అధికారి, ఇన్స్పెక్టర్ (సివిల్ సప్లై) వారు సంయుక్తంగా కలిసి మెదక్ జిల్లాలోని కుల్చారం మండలం & గ్రామంలో గల శ్రీ సత్య సాయి ఆగ్రో రైస్ మిల్ ఇండస్ట్రీస్ లో తనిఖీలు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖిలలో ఖరిఫ్ (2025-26) సీజన్ కి సంబదించిన 3029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం (75, 749 బ్యాగులు) తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.తక్కువగా ఉన్న 3029.960 MT's ధాన్యం యొక్క విలువ 7,17,79,752.40/-. తదుపరి సదరు రైస్ మిల్ యజమాని డి.శ్రీనివాస్ పై EC Act -1955 కింద 6-A కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కొరకు మెదక్ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించడం జరిగిందనీ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో హెడ్ బాయ్ – హెడ్ గర్ల్ ఎన్నికలు







**వెల్దుర్తి,జులై 21, (సిరి న్యూస్ ):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యెల్దుర్తి లో మంగళవారం విద్యార్థి నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించి ఎన్నికల్లో పాల్గొన్నారు.ఎన్నికల ఫలితాలలో పదవ తరగతి విద్యార్థి బి. అజయ్ గౌడ్,హెడ్ బాయ్‌గా, సదాల లిఖిత హెడ్ గర్ల్ గా ఎన్నికయ్యారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య అభినందించి, విద్యార్థులకు ఆదర్శ నాయకులుగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, "విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడమే ఇటువంటి ఎన్నికల ప్రధాన ఉద్దేశ్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు,నర్సింహా రెడ్డి, చార్లెస్, నవనీత, అమూల్య, సునీత, వెంకట్ రెడ్డి, ధనరాజ్, జయసుధ, ప్రశాంతి దేవి, రేణుకా దేవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాంబండ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు !!

### విద్యుత్ సరఫరాలో అంతరాయం




**శివంపేట్ జులై 21 (సిరి న్యూస్ )**

శివంపేట్ మండలంలోని పాంబండ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు జరుగుతున్నాయి సబ్ స్టేషన్ పరిధిలోని పాంబండ పోతుల బొగుడ భీమ్లా తండ, ఉసిరికపల్లి రైతులు బుధవారం ఉదయం 9 గంటల నుండి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు. ఈ విషయంలో ప్రజలు గమనించి తమకు సహకరించగలరని ఏఈ నరేందర్,లైన్ మెన్ ముత్యాలు కోరుతున్నారు

# విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- దోమడుగు ప్రభుత్వ పాఠశాలకు రూ.27 లక్షల సీఎస్ఆర్ వరం
- మౌలిక వసతుల ప్రారంభం
- బాలికలకు ఏడాది సరిపడా శానిటరీ ప్యాడ్ల పంపిణీ





**గుమ్మడిదల, జూలై 21 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు ప్రభుత్వ పాఠశాలకు న్యూ ల్యాండ్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.27 లక్షల వ్యయంతో కల్పించిన మౌలిక వసతులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రారంభించారు. దోమడుగు వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలకు నిర్మించిన నూతన మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, గ్రిల్స్‌తో పాటు విద్యార్థుల కోసం టేబుళ్లు, కుర్చీలు తదితర సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడం అంటే సమాజ భవిష్యత్తు బలోపేతం కావడమేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు మంచి వాతావరణంలో చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో పాఠశాల అభివృద్ధికి సహకరించిన న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ విద్య మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో మరిన్ని పరిశ్రమలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, ఎంఈఓ పౌలిన, వార్డు కౌన్సిలర్లు సోనీ, వరలక్ష్మి, మాధవి, నిర్మల, విజయలక్ష్మి, రాజశేఖర్, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, మురళి, సంజీవరెడ్డి, రమేష్, కిషన్, జైపాల్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కలమ్మ, ఫయాజ్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఏడాది పాటు సరిపడా శానిటరీ ప్యాడ్లను న్యూ ల్యాండ్ పరిశ్రమ తరఫున అందజేశారు. అలాగే రక్తహీనత నివారణ కోసం కాల్షియం, మల్టీ విటమిన్ సిరప్‌లను పంపిణీ చేశారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు.

# రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రిని ఈఎస్ఐసీ ఆధీనంలోకి తీసుకోవాలి..

- పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి: ఎంపీ రఘునందన్ రావు

**రామచంద్రపురం, జూలై 21 (సిరి న్యూస్):**

మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఢిల్లీలోని ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తెలంగాణలో ఈఎస్ఐ సేవల విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రిని ఈఎస్ఐసీ ఆధీనంలోకి తీసుకోవాలని, అలాగే పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ ఆఫీస్ ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. రామచంద్రపురం ఈఎస్ఐ ఆస్పత్రి పటాన్‌చెరు, ఇస్నాపూర్, సదాశివపేటతో పాటు పరిసర పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో వేలాది మంది ఈఎస్ఐ బీమా పొందిన కార్మికులు, వారి కుటుంబాలకు కీలక వైద్య సేవలు అందించే అవకాశముందని ఎంపీ తెలిపారు. అయితే ప్రస్తుతం మౌలిక వసతులు, వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో రోగులు చికిత్స కోసం సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిపై ఆధారపడాల్సి వస్తోందని వివరించారు.తెలంగాణలో లక్షలాది మంది ఈఎస్ఐ లబ్ధిదారులు ఉన్నందున రామచంద్రపురం ఆస్పత్రిని ఆధునిక వైద్య సదుపాయాలతో బలోపేతం చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఎంపీ కోరారు. అలాగే పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో ఈఎస్ఐసీ సబ్ రీజినల్ కార్యాలయం ఏర్పాటు చేస్తే కార్మికులకు ఈఎస్ఐ సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తాయని డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు.




# చెరువుల ఆక్రమణలకు చెక్.. బఫర్ జోన్‌లో నిర్మాణాలపై క్రిమినల్ కేసులు

- జీఎంఆర్
- అమీన్పూర్, పటాన్‌చెరు చెరువుల సుందరీకరణకు ప్రత్యేక కార్యాచరణ
- ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశం



**పటాన్‌చెరు, జూలై 21 (సిరి న్యూస్):**

చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ (FTL) పరిధిలో ఎలాంటి ఆక్రమణలు సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన చెరువుల పరిరక్షణ, అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. అమీన్పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలోని చెరువుల సరిహద్దులు, బఫర్ జోన్‌లు, ఎఫ్‌టీఎల్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే బీరంగూడ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ పోచమ్మకుంట, అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జంగంకుంట చెరువుల సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వడక్పల్లి గ్రామ చెరువు బఫర్ జోన్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమణకు పాల్పడిందని స్థానికులు ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే, వెంటనే ఆ నిర్మాణాన్ని తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించాలంటే చెరువుల పరిరక్షణ అత్యంత కీలకమని గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో చెరువుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డీఈ బాలగణేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-65 పనుల్లో లోపాలు సరిదిద్దాలి.. లేదంటే కేంద్రానికి ఫిర్యాదు

- జీఎంఆర్
- నాణ్యతలేని పనులపై అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే హెచ్చరిక
- ప్రజాధనం దుర్వినియోగం సహించబోమని స్పష్టం




**పటాన్‌చెరు, జూలై 21 (సిరి న్యూస్):**

మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు రూ.1,200 కోట్ల వ్యయంతో చేపడుతున్న జాతీయ రహదారి-65 విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, అవినీతిని సహించబోమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం సాయంత్రం పటాన్‌చెరులోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి రుద్రారం గణేష్‌గడ్డ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. నిర్మించిన కొద్ది రోజులకే సర్వీస్ రోడ్లు దెబ్బతినడం, వర్షపు నీటి కాలువలు కూలిపోవడం పర్యవేక్షణలో లోపాలను బయట పెడుతున్నాయని పేర్కొన్నారు.రహదారి విస్తరణలో వెలికి తీసిన విలువైన మట్టిని ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించకుండా ప్రైవేట్ సంస్థలకు తరలించడం సరికాదని మండిపడ్డారు. అలాగే తొలగించిన మహనీయుల విగ్రహాలను పటాన్‌చెరు సాకి చెరువు కట్టపై పునఃప్రతిష్ఠించాలని పలుమార్లు సూచించినా చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇకపై అధికారులు, కాంట్రాక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. లేనిపక్షంలో ప్రజల తరఫున కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పాటు సంబంధిత కేంద్ర మంత్రులకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తానని హెచ్చరించారు.ఈ సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ సందీప్, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కాకా సైన్యానికి..వంశీకృష్ణ అండ..

- కాకా అభిమానులకు అండగా ఎంపీ వంశీకృష్ణ..
- కార్యకర్తలపై దాడులు సహించబోం..
- చిల్లర రాజకీయాలకు గట్టి హెచ్చరిక..
- తప్పుడు కేసులు పెడితే ప్రతిఘటన తప్పదు..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 21 (సిరి న్యూస్)**



కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు, రాజకీయ వేధింపులు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణ హెచ్చరించారు. మాజీ మంత్రి కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా కాకా వెంకటస్వామి పార్టీ కార్యకర్తలకు ఎలా అండగా నిలిచారో, తాను కూడా అదే విధంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వంశీకృష్ణ తెలిపారు. కార్యకర్తలకు కష్టం వచ్చినా, నష్టం జరిగినా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తనకు తెలియజేయాలని సూచించారు. కాంగ్రెస్ కుటుంబంలో ప్రతి కార్యకర్త భద్రత, గౌరవం తన బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్ష సాధింపు కోసం చిల్లర రాజకీయాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అలాంటి చర్యలకు ప్రోత్సహించే వారిపైనా తగిన రీతిలో స్పందిస్తామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను తిప్పికొడతామని, కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలవడంలో ఎలాంటి రాజీ ఉండదని వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్యకర్తలపై ఎవరైనా చేయి వేయాలనుకుంటే ముందుగా ఆ దెబ్బ తనపైనే పడుతుందని హెచ్చరిస్తూ, కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# రామాయంపేటలో వీధికుక్క బీభత్సం..





- చిన్నారులతో సహా 10 మందిపై దాడి.
- గాయపడ్డ వారిని పరామర్శించిన మున్సిపల్ పాలకమండలి సభ్యులు.

**రామాయంపేట, జూలై 21(సిరి న్యూస్)**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఎస్సీ కాలనీ, బుడగ జంగాల కాలనీలో మంగళవారం వీధికుక్క బీభత్సం సృష్టించింది. కాలనీలో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులతో పాటు మొత్తం 10 మందిపై కుక్క దాడి చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.దాడిలో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడగా, మరో పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజులుగా ఇదే కుక్క పశువులతో పాటు మనుషులపై కూడా దాడి చేస్తోందని స్థానికులు తెలిపారు.ఈ ఘటనతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వీధికుక్కలను వెంటనే పట్టుకుని ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. స్పందించిన మున్సిపల్ పాలకవర్గం. వీధి కుక్క పలువురిని గాయపరిచిన సంఘటన తెలుసుకున్న రామాయంపేట మున్సిపల్ పాలకవర్గం సభ్యులు హుటాహుటిన కామారెడ్డి కి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడ్డ వారిని పరామర్శించారు. వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు వెళ్లి వారికి ధైర్యం చెప్పారు.

# జోగిపేటలో ప్రశాంతంగా ఉన్ని సంఘం ఎన్నికలు





- 86.04 శాతం పోలింగ్
- ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారి

**జోగిపేట, జూలై 21, (సిరిన్యూస్):**

జోగిపేట ఉన్ని సహకార సంఘం ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక సంఘం కార్యాలయ ఆవరణలో ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారి ఎన్నికల ఏర్పాట్లు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం సంఘం పరిధిలో 442 ఓట్లకు గాను 382 మంది ఓట్లు వేశారు.86.04 శాతం పోలింగ్ నమోదైనట్టు ఆమె తెలిపారు. ఏడు డైరెక్టర్లకు గాను 10 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓటర్లు బ్యాలెట్ పేపర్ పైన ఏడు మంది గుర్తులకు ఓట్లు వేయాల్సి ఉంటుంది అని అధికారులు తెలిపారు. ఎన్నికల సరళని జోగిపేట ఎస్సై గిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఉదయం 10 గంటల వరకు సంఘం పరిధిలోని 56 గ్రామాలకు చెందిన ఓటర్లు క్యూ లైన్ లో బారులు తీరారు. ఒక్కొక్కరిని ఏజెంట్లు ఓట్లు పరిశీలించి లోనికి పంపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మాజీ చైర్మన్ ప్యానెల్ విజయం మొత్తం సంఘంలో 9 మంది డైరెక్టర్లు ఉండగా. ఇందులో ఇద్దరు మహిళలు ఇదివరకే ఏకగ్రీవమయ్యారు. అందులో ఏడు మంది డైరెక్టర్లకు గాను పదిమంది బరిలో నిలిచారు. ఈరోజు జరిగిన ఎన్నికల్లో రొడ్డ కృష్ణయ్య 315, గొల్ల నారాయణ 309, జుట్టు నరసింహులు 407, దండు నర్సింలు 303, సత్యనారాయణ 289, సంగమేశ్వర్ 287, బి. సాయిలు 281 ఓట్లు రాగా విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారి తెలిపారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు పరాజయం పాలయ్యారు. మాజీ చైర్మన్ రొడ్డ క్రిష్ణయ్య ప్యానెల్‌లోని మొత్తం డైరెక్టర్లు గెలుపొందడం విశేషం.

# బహుళ అంతస్తుల నిర్మాణాలు ఆగాల్సిందే!

- ఇరుకు రోడ్లలో ఎత్తైన భవనాలు
- రేపు పెద్ద ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు?
- బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీ వాసులు!
- జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు వినతి

**అమీన్పూర్ జులై 21 సిరి న్యూస్**



అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పటేల్ గూడా పరిధి బిహెచ్ఎల్ మెట్రో కాలనీ రోడ్ నెంబర్ 11 లో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్న బహుళ అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి అని బిహెచ్ఇఎల్ మెట్రో సొసైటీ తరపున డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ఇస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తు ముప్పులు ఇరుకైన రోడ్లపై భారీ నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఫైర్ ఇంజన్ లేదా అంబులెన్స్ రావడం కూడా అసాధ్యంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ కష్టాలు మౌలిక వసతుల కొరత ఇప్పటికే ఉన్న 20 ఫీట్ల రోడ్డుపై ఎత్తైన భవనాలు నిర్మిస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు డ్రైనేజ్ మురుగు ఉప్పొంగడం తాగునీటి సరఫరా దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు.అనుమతులపై నిలదీత హెచ్ఎండిఏ పర్మిషన్లు లేకున్నా, పాత పంచాయతీ పరిమిషన్లతో ఎలాంటి షడ్ బ్యాగ్స్ వదలకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అధికారులు ఏ ప్రాతిపాదికన అనుమతులు ఇచ్చారని స్థానిక నివాసితులు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, బీహెచ్ఈఎల్ మెట్రో సొసైటీ అధ్యక్షులు నరసింహులు , భాస్కర్ , నరేందర్ శ్రీను మల్లికార్జున్ రాఘవేందర్ శంకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఓటర్ల మిస్ కావద్దు

**ఓటర్ల నమోదు లో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**కాంగ్రెస్ బీఎల్ఏలతో సమావేశం**

**జోగిపేట, జూలై 21, (సిరిన్యూస్):**

అందోలు నియోజకవర్గంలో ఓటర్ల నమోదు లో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Sఐఎస్ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం పై మంగళవారం ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల బీఎల్ఏలు, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Sఐఎస్ఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ కు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని బీఎల్ఏలకు మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో బూతు లెవల్ ఏజెంట్లు ఎదుర్కొన్న అనుభవాలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బూతుల వారిగా ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయి, నమోదు కాని ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి వారి ఎన్యూమరేషన్ ఫారాలను అందించి ఓటరు గా నమోదు కు అవసరమైన సహాయం అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. అందుకు అవసరమైన అవగాహనను ఓటర్లకు కల్పించేలా కృషి చేయాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అలసత్వం లేకుండా బూత్ ల వారీగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా Sఐఎస్ఆర్ ప్రక్రియను పూర్తిచేసి ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారుల లకు అందించాలన్నారు. బూతుల వారిగా సమన్వయం చేసుకొని కార్యకర్తలు, బీఎల్ఏలు ప్రజా ప్రతినిధులు సహకరించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజీవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ నియోజకవర్గం లోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్, బాలాజీ నరసింహులు, దుర్గారెడ్డి, దశరథ్, రమేష్ జోషి , శివరాజ్, శేషారెడ్డి, దిగంబర్ రావు, రమేష్ లు, మాజీ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్స్ , ఇతర ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఆధునిక సాగుకు కొత్త వెలుగు..

**ఆధునిక సాగుపై రైతులకు విజ్ఞాన పాఠాలు..**

**విదేశీ మొక్కలతో అధిక దిగుబడుల లక్ష్యం.!**

**ఉద్యాన పంటలపై ప్రత్యక్ష శిక్షణ..**

**రైతు ఆదాయమే లక్ష్యంగా ఉద్యాన శాఖ అడుగులు.!**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 21 (సిరి న్యూస్)**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో మంచిర్యాల జిల్లాలో రైతులకు ప్రత్యేక విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఉద్యానవన శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు పండ్ల తోటలు, కూరగాయల సాగు, నూతన వ్యవసాయ విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు సూక్ష్మ వాతావరణ విధానంలో మొక్కల పెంపకం, శాస్త్రీయ పద్ధతుల్లో తోటల నిర్వహణ, అధిక ఉత్పత్తి సాధించే విధానాలను వివరించారు. బంగ్లాదేశ్, థాయిలాండ్ వంటి విదేశాల నుంచి తెప్పించిన నూతన రకాల పండ్ల మొక్కల సాగు విధానాలను రైతులకు పరిచయం చేశారు. మామిడి, జామ, బొప్పాయి, ఆయిల్ పామ్ తోటల పెంపకం, చేపల పెంపకం, వివిధ రకాల పూల మొక్కలు, కూరగాయల సాగు విధానాలను రైతులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆధునిక సాగు విధానాలను పాటించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించి అధిక లాభాలు పొందవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి (డీహెచ్ఎస్ఓ) అనిత, ఉద్యాన అధికారి అరుణ్ కుమార్, భీమిని మండలం, బెల్లంపల్లి మండలాలకు చెందిన ఉద్యాన శాఖ సిబ్బంది అర్చన, శ్వేత రాణి, ఉద్యాన సాంకేతిక అధికారి (హెచ్ఓ-టి) తిరుపతి, చెన్నూరు ప్రాంతానికి చెందిన కళ్యాణి, మంచిర్యాలకు చెందిన సహజ, రాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.రైతులకు ఉపయోగపడే విధంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆధునిక పద్ధతులపై అవగాహన పెరగడం వల్ల సాగులో మార్పులు తీసుకువచ్చి మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యాన సాగుతో రైతు రాజు..!ఆధునిక పద్ధతులతో ఆదాయానికి కొత్త దారి..!



# పక్కాగా ఓటర్ల జాబితా సవరణ!

**బి ఎల్ ఓ సూపర్వైజర్లతో కాట సమీక్ష!**
**ఓటర్ల జాబితా పై కాంగ్రెస్ ప్రత్యేక ఫోకస్**
**బోగస్ ఓటర్లకు చెక్ సవరణలో నిర్లక్ష్యం వద్దు**
**బి ఎల్ వో సూపర్వైజర్లతో కాటా శ్రీనివాస్ గౌడ్**






**అమీన్పూర్ జూలై 21 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బి ఎల్ ఓ సూపర్వైజర్లతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమీక్ష ఓటర్ల జాబితా ముసాయిదా సవరణ ప్రక్రియ వేగవంతంగా పారదర్శకంగా సాగేలా బిఎల్ఓ సూపర్వైజర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించామని తెలిపారు. డూప్లికేట్ బోగస్ ఓట్ల తొలగింపు జాబితాలో చనిపోయిన వారి పేర్లు రెండు చోట్ల ఉన్న డుప్లికేట్ లేదా బోగస్ పోట్లను నిబంధనల ప్రకారం తొలగించాలని ఆయన తెలిపారు.క్షేత్రస్థాయి ఆర్యవైశ్య సూపర్వైజర్లు తమ పరిధిలోని బిఎల్ఓ ల పనితీరును ప్రతినిత్యం పర్యవేక్షించాలని క్షేత్రస్థాయి పరిశీలన పక్కగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. ప్రజా అవగాహన ఓటర్ల నమోదు మరియు సవరణలకు సంబంధించిన గడువుపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కోఆర్డినేటర్లు నాగరి గారి ప్రీతం, గూడూరు శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో ప్రతిరోజు చేపడుతున్న ఎన్యుమరేషన్, ఫారంల నింపుదల ఓటర్ల వివరాల సేకరణ ఇతర సవరణ ప్రక్రియ వేగవంతంగా చేసేలా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నిర్మించిన గోడలు, గేటు తొలగింపు...

**జిల్లా అధికారి డి ఎల్ పి ఓ అనిత..**



**హత్నూర, జూలై 21,(సిరి న్యూస్)**

హత్నూర మండలం చింతల చెరువు గ్రామ శివారులోని రెడ్డీపాలెం వెళ్ళే దారి సమీపంలో ఉన్న మామిడి తోటలో గ్రామపంచాయతీ అనుమతులు, అవసరమైన లెవెట్, నాలా అనుమతులు తీసుకోకుండా అక్రమంగా రోడ్డు నిర్మించి, సాయి కృష్ణ ఫామ్ హౌస్ నిర్మించారు. సంబంధించిన గోడలు, గేటు నిర్మించిన ఘటనపై అధికారులు చర్యలు చేపట్టారు.ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి విచారణ నిర్వహించారు. విచారణలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించడంతో జిల్లా స్థానిక సంస్థల అధికారి (డీఎల్పీఓ) అనిత ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన గోడలు, గేటును తొలగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో యూసుఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చేపట్టే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా రోడ్లు, గోడలు, ఇతర నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.



# ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ

- **అన్నారం సర్వే నెం. 261 పై జిల్లా కలెక్టర్ కు గుమ్మడిదల పురపాలక సంఘం వినతి.**

**గుమ్మడిదల, జూలై 21 (సిరి న్యూస్):**



అన్నారం గ్రామంలోని 261 సర్వే నంబర్ కు సంబంధించిన భూములపై సమగ్రంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గుమ్మడిదల మున్సిపాలిటీ పాలకవర్గం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలోని సర్వే నెం. 261లో ప్రభుత్వ భూమిని పరిశ్రమ ఆక్రమించిందనే ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, కౌన్సిలర్లు కోరారు. అన్నారం గ్రామంలోని సర్వే నెం. 261లో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ, ఆ భూమిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో పాటు అక్రమనకు గురయ్యాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని ఆక్రమించడం వల్ల ప్రభుత్వానికి నష్టం కలగడంతో పాటు ప్రజలకు చెందాల్సిన విలువైన వనరులు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు భూ రికార్డులను పూర్తిగా పరిశీలించి, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సర్వే పరికరాలతో సంయుక్తంగా సర్వే నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు, సంస్థలు అక్రమంగా ఆక్రమించాయా అనే అంశాన్ని నిర్ధారించాలని, ఆక్రమణ జరిగినట్లు తేలితే చట్టప్రకారం ఆక్రమణదారులను తొలగించి ప్రభుత్వ భూమిని తిరిగి రెవెన్యూ శాఖ ఆధీనంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విచారణలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు సహకరించిన లేదా అనుమతించిన వ్యక్తులు ఉన్నట్లు తేలితే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా హద్దురాళ్లు ఏర్పాటు చేయడం, కంచె వేయడం వంటి రక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సోనీ, మాధవి, నిర్మల, వరలక్ష్మి , విజయలక్ష్మి , నరేందర్ రెడ్డి, మురళి, సంజీవరెడ్డి, కిషన్, రాజశేఖర్, రాజిరెడ్డి, చక్రపాణి, కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న ఖర్గే

- **గుమ్మడిదల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్ది మౌనిక రెడ్డి**
- **మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**
- **కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ.. ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్ష**

**గుమ్మడిదల, జూలై 21 (సిరి న్యూస్):**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఖర్గే ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్ది మౌనిక రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతోందని అన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఖర్గే చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న ఖర్గే ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను చేపడతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్యాగరి కృష్ణ, చింతల వీరేష్, మద్ది నవీన్ రెడ్డి, గుమ్మడిదల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మండల శ్రావణ్ గౌడ్, మద్ది విష్ణువర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణ పనుల్లో విద్యుత్ షాక్‌తో మేస్త్రీ మృతి

- **వర్షా నికి తడిసిన కర్ర విద్యుత్ తీగలకు తగలడంతో విషాదం**
- **గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**గుమ్మడిదల, జూలై 21 (సిరి న్యూస్):**



ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా వర్షానికి తడిసిన కర్ర ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో మేస్త్రీ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద ఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొంతపల్లి గ్రామానికి చెందిన హరిబాబు తన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాడు. ఈ పనుల్లో మేస్త్రీగా వెంకటేష్ పనిచేస్తున్నాడు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో వెంకటేష్ చేతిలో ఉన్న కర్ర ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిపోవడంతో ఆ కర్ర ఇంటి ముందుగా వెళ్తున్న విద్యుత్ తీగలను ప్రమాదవశాత్తు తాకడంతో వెంకటేష్ తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతడిని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గుమ్మడిదల ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనతో బొంతపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాకాలంలో ఇంటి నిర్మాణ పనులు నిర్వహించే సమయంలో విద్యుత్ తీగల సమీపంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

# చౌటకూర్ లో గిరిజన లా కళాశాల

- **రూ.35.50 కోట్లు మంజూరు**
- **రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహ**

**జోగిపేట , జూలై 21(సిరి న్యూస్):**



ఆందోల్–జోగిపేట డివిజన్‌లోని చౌట్‌కూర్ గ్రామంలో గిరిజన బాలుర రెసిడెన్షియల్ లా కళాశాల నిర్మాణానికి రూ.35.50 కోట్ల పరిపాలనా అనుమతి లభించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు. కళాశాల మంజూరుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన న్యాయ విద్య అందుబాటులోకి తీసుకురావడం, వారికి ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న సంకల్పానికి ఇది మరో నిదర్శనమని అన్నారు. ఆందోల్ నియోజకవర్గానికి మరిన్ని విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు తీసుకురావడానికి ఇదే పట్టుదలతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చవ్వాలని ప్రతి ప్రాజెక్టు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఇదే నా లక్ష్యం అని అన్నారు. ఆందోల్ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# విద్యుత్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన చైర్మన్

- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**
- **ట్రాన్స్‌కో అధికారులతో కలిసి ఘటనపై ఆరా**
- **మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులకు సూచన**

**గుమ్మడిదల, జూలై 21 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వార్డు వీరభద్ర కాలనీలో విద్యుత్ షాక్‌కు గురై భవన నిర్మాణ మేస్త్రి వెంకటేష్ మృతి చెందిన ఘటనపై గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ సంఘటన స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ట్రాన్స్‌కో అధికారులతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకున్న ఆయన, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై ట్రాన్స్‌కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఘటనకు గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇటువంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# పేరుకే పారిశ్రామిక వాడ_ _ _

- గ్రంథాలయం లేక విద్యార్థుల వేదన
- సెస్ వసూలు మాత్రమే... సౌకర్యం మాత్రం శూన్యం
- గ్రంథాలయ ఏర్పాటుకు నాయకులు, అధికారులు ముందుకు వస్తారా?
- గ్రంథాలయం పై దృష్టి పెట్టాలని మున్సిపల్ పాలకవర్గానికి ప్రజల మొర




**(సిరి న్యూస్, గుమ్మడిదల)**

పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞానానికి మూలం అని పెద్దలు చెబుతుంటారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు అభ్యసించేందుకు గ్రంథాలయాలు ఎంతో కీలకంగా మారుతున్నాయి. కానీ గుమ్మడిదల మండల కేంద్రంలో మాత్రం ఈ ప్రాథమిక సదుపాయం లేకపోవడం బాధాకరం.పారిశ్రామిక వాడ ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ పాలకవర్గం వందలాది మందికి ఉపయోగపడే గ్రంథాలయం ఏర్పాటులో మాత్రం చొరవ చూపడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు గుమ్మడిదలలో ఇప్పటికీ ఒక సరైన గ్రంథాలయం లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో సుమారు 20 సంవత్సరాల క్రితం ఒక గ్రంథాలయం పనిచేసింది. కొంతకాలం వ్యవసాయ విస్తీర్ణ అధికారి నివాసంలో కొనసాగిన ఈ గ్రంథాలయం అనంతరం పూర్తిగా నిలిచిపోయింది. గ్రంథాలయాల నిర్వహణ గ్రామ పంచాయతీల బాధ్యత అయినప్పటికీ, ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతో పాటు గ్రంథాలయ సెస్ పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ గ్రంథాలయం మాత్రం అందుబాటులో లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.మండల కేంద్రంగా ఏర్పడి ఐదేళ్లు దాటినా, మున్సిపాలిటీగా మారి ఏడాది కావొచ్చినా, ఈ ప్రాంతంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పరిశ్రమల సహకారంతో సాధ్యం కాదా?

గుమ్మడిదలలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ, సామాజిక బాధ్యతగా గ్రంథాలయం ఏర్పాటు చేయాలనే ఆలోచన కనిపించడం లేదు. పరిశ్రమల యాజమాన్యాలు లేదా దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయం స్థాపిస్తే, అది అనేకమంది విద్యార్థులకు విజ్ఞాన భాండాగారంగా మారుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గ్రంథాలయంలో సరిపడా పుస్తకాలు ఉంటే ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఇది పెద్ద ఆర్థిక భారం తగ్గించే అవకాశం కల్పిస్తుంది. అదేవిధంగా లైబ్రేరియన్‌కు ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు.

### మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్

గుమ్మడిదల మండల కేంద్రం అన్ని గ్రామాలకు సమదూరంలో ఉండటంతో ఇక్కడ గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. పుస్తకాలు కొనలేని పరిస్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థులకు ఇది పెద్ద సహాయంగా నిలుస్తుందని వారు అంటున్నారు.సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తక్షణమే స్పందించి గుమ్మడిదలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### మున్సిపాలిటీపై నిరుద్యోగుల ఆశలు

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రంథాలయం ఏర్పాటు చేయాలని నిరుద్యోగ యువత ఆశిస్తున్నారు.ఇప్పటి పరిస్థితుల్లో పుస్తకాలు కొనలేని విద్యార్థులకు గ్రంథాలయం ఒక వరంగా మారుతుందని వారు చెబుతున్నారు. ఆలయాలు, క్రీడా కార్యక్రమాలు, ఇతర పనుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, విద్య కోసం గ్రంథాలయం ఏర్పాటు చేస్తే అది సమాజానికి దీర్ఘకాల ప్రయోజనం కలిగించే నిర్ణయమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

### గ్రంథాలయ ఏర్పాటుపై పాలకవర్గం ఎందుకు దృష్టి సారించడం లేదు?

పారిశ్రామిక ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదల పురపాలక సంఘంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రజా గ్రంథాలయం ఏర్పాటు విషయంలో పాలకవర్గం ఎందుకు దృష్టి సారించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, పుస్తక ప్రియులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే మున్సిపాలిటీలో గ్రంథాలయం ఏర్పాటుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల మద్దతు కోసం భారీగా ఖర్చు చేసి విజయం సాధించిన ప్రజాప్రతినిధులు, సమాజానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే గ్రంథాలయం ఏర్పాటుపై మాత్రం చొరవ చూపడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుమ్మడిదలలో ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రజా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు పాలకవర్గాన్ని కోరుతున్నారు.







## సర్ కార్యక్రమానికి అండగా ఉమాదేవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 21, (సిరి న్యూస్):** రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని ఉమాదేవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఓటరు సవరణ (సర్) కార్యక్రమంలో బాధ్యతాయుతంగా పాల్గొంటూ అధికారులకు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పేరవేన సమ్మయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ, సర్ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి తమ కాలనీలో బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు దరఖాస్తులను నింపించడంతో పాటు అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నామని తెలిపారు. అలాగే బీఎల్ఓలు, బీఎల్ఏలకు తమ అసోసియేషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని, వారితో కలిసి బస్తీలో పర్యటిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యంగా ప్రతిరోజూ సర్ కార్యక్రమంలో పాల్గొంటున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకుని, ఓటరు వివరాలను సరిచేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్



కోశాధికారి షేర్వీరాల కృష్ణమూర్తి గుప్తా, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**చేగుంట, జులై 21, (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చేగుంటలో మంగళవారం గాంధీ చౌరస్తా వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించిన. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ తాడెం వెంగళరావు, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, దౌల్తాబాద్ ఏఎంసీ చైర్మన్ కనకయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సర్ ఫారమ్‌ల నమోదులో విశేష కృషి చేసిన బిఎల్‌ఓ

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 21, (సిరి న్యూస్):** జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని బూత్ నెం. 516లో సర్ ఫారమ్‌ల నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేసిన బిఎల్ఓ కొత్తపేట బాల పోచయ్య మరియు బీఆర్ఎస్ బిఎల్ఎ జి.ఎన్. రమణారావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ బూత్‌లో మొత్తం 1,380 మంది ఓటర్లలో 991 మంది సర్ ఫారమ్‌ల నమోదు పూర్తి చేసి సుమారు 70 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓ లు, బిఎల్ఏ లు అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, వారి సేవలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో విలువైనవని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సర్ ఫారమ్‌ల నమోదును కూడా వేగవంతం చేసి ఆగస్టు 3వ తేదీలోపు 100 శాతం నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

## వెల్దుర్తి మండలంలో డిఎల్పిఓ ఆకస్మిక తనిఖీ



**వెల్దుర్తి, జులై 21, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనితీరును పరిశీలించడానికి హస్తాలుపూర్, గ్రామానికి అలాగే వెల్దుర్తి మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎల్పిఓ సాయిబాబా. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ఇక్కడ అమలు కావడం జరుగుతుందని, కానీ వర్షాకాలం కావడం వలన ఈ లైన్ ఏరియాలో వీటి నిల్వ కొంత గుర్తించడం జరిగింది. కొన్ని మేజర్ డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సెక్రటరీలకు తెలియజేశారు.అయితే పంచాయతీ కార్యదర్శులు ముఖ్యంగా ఇంటిలో మొదలైన చెత్త నాలుగు రకాల విడిభాగాలుగా మనం సేకరించడం జరుగుతుంది. దీనికి మహిళా సంఘాలతోటి ప్రతి గృహినికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని వారు తెలిపారు. ఈ నాలుగు చిత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగితే ప్లాస్టిక్ అంత రోడ్ల మీదకు డ్రైనేజీలకు రాదు. ముఖ్యంగా ఇప్పుడు డ్రైనేజ్ ప్రధాన సమస్య. ప్లాస్టిక్ చేరడం వల్ల నీరు సక్రమంగా వెళ్లడం లేదు. దీనివలన అక్కడక్కడ డ్రైనేజీ మొత్తం నిండిపోయి ప్రక్కకు రోడ్డుపైకి రావడం జరుగుతుంది. అందరూ సెక్రటరీలు ఈ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ మీద చక్కగా చొరవ చూపాలి. ప్లాస్టిక్ ను కలెక్ట్ చేయాలి అదే చెత్త తోని ఎరువు తయారు చేయాలి. ఇది అన్ని గ్రామాల్లో అమలు అయ్యేలా చూడాలిఅని వారికి సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మనం అందరం ప్రయత్నం చేసి మన గ్రామాలను ఇంకా పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నించాలి. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ ని సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు




**దమ్మపేట, జులై 21, (సిరి న్యూస్):** దమ్మపేట నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ మద్దినేని మురళీ ని మంగళవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ దమ్మపేట టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చిలకా శ్రీను, సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, శంకరవర అయ్యప్ప, ఉల్వల రాంబాబు, బి.ఎల్.ఎ దేరంగుల శివ, కాంగ్రెస్ శ్రేణులు కందుల వెంకటేశ్వరరావు, దేవయ్య, మహాదేవ చారి. ఈ సందర్భంగా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలని తహసీల్దార్ ని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ మీ అమూల్యమైన సేవలు మండల ప్రజలకు, రైతులకు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలియజేశారు.

## మంత్రి వివేక్ ను కలిసిన కవ్వంపల్లి



**హైదరాబాద్ బ్యూరో, జులై 21, (సిరి న్యూస్) :** హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, కార్మికులు, ఉపాధికి సంబంధించిన అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరగా, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

**కుకునూరుపల్లి, జులై 21, (సిరి న్యూస్):** ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంగళవారం శిక్షణ తరగతులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తెలుగు, గణితం, ఇంగ్లీషు సబ్జెక్టులలో విద్యార్థులను అభివృద్ధి చెందే విధంగా పనిచేయాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ అంశాలను పాఠశాలల్లో అమలుపరిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్ది మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ లుగా సత్య కృష్ణ, రాంప్రసాద్, శ్రీనివాస్, మాధురి వ్యవహరించారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఒత్తిడిని జయించండిలా..!

వ్యక్తిగత జీవితం, ఉద్యోగ జీవితం సమన్వయం చేసుకొనే క్రమంలో చాలా మంది ఒత్తిడికి గురవుతుంటారు. స్ట్రెస్, డిప్రెషన్ అనేవి అనేక ఇతర వ్యాధులకు కూడా కారణం అవుతున్నాయి. తాత్కాలికమైన ఒత్తిడి వల్ల కొన్ని లాభాలున్నప్పటికీ.. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్తున్నారు. అసలు ఈ ఒత్తిడిని ఎలా జయించాలి? మానసిక నిపుణులు ఏం చెబుతున్నారు? ఈ కథనంలో తెలుసుకుందాం.



## ధ్యానంతో రిలాక్స్

రోజుకు కొన్ని నిమిషాలపాటు ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని జయించొచ్చు. ప్రశాంతమైన మ్యూజిక్ వినడంతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. పచ్చదనం ఉన్న ప్రాంతంలో వాకింగ్ చేయడం ద్వారా ఒత్తిడిని జయించొచ్చు. నిరంతర వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. వ్యాయామం చేసే సమయంలో ఎండార్ఫిన్ విడుదలవుతుంది. దీన్ని ద్వారా ఒత్తిడి నుంచి బయటపడొచ్చు.

## ముందుగా ఒత్తిడిని గుర్తించండి

ఒత్తిడిని జయించాలంటే ఒత్తిడి ఎందుకు వచ్చిందో తెలుసుకోవడం మొదటి అడుగు. ముందు ఒత్తిడి కలిగించే వ్యక్తులు, పరిస్థితులను అధ్యయనం చేయాలి. అటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా చూసుకోవాలి. మీకు ఒత్తిడి కలిగించే వ్యక్తులకు దూరంగా ఉండాలి.

## ఆరోగ్యకరమైన ఆహారం కూడా..

ఒత్తిడిని జయించాలంటే పండ్లు, కూరగాయలు, మాంసాహారాలు, తృణ ధాన్యాలు తీసుకోవాలి. అధిక కాఫీ, మద్యపానాలు, చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు సైతం ఒత్తిడిని పెంచుతాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండటం బెటర్. ఇక ఇష్టమైన వ్యక్తులతో మాట్లాడటం.. పుస్తకాలు చదవడం ద్వారా కూడా ఒత్తిడిని జయించొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.









# లెమన్ ఆయిల్‌తో ఒత్తుగా జుట్టు

జుట్టుగా ఒత్తుగా ఉండాలన్నది అందరి కల. కానీ ప్రస్తుత జీవనశైలి, పని ఒత్తిడి తదితర కారణాలతో జుట్టు రాలుతూనే ఉంది తప్ప.. ఒత్తుగా ఉండటం లేదు. చాలా చిన్నవయసులోనే బట్ట తల కూడా వచ్చేస్తోంది. ఇక స్త్రీలకు పొడవైన జుట్టు.. అందమైన కురులు చక్కటి అందాన్ని ఇస్తాయి. కానీ ఇప్పుడు పొడగాటి, ఒత్తైన జుట్టు ఎక్కడా కనిపించడం లేదు. ఇక జుట్టును ఒత్తుగా ఉంచుకోవడానికి రకరకాల ఆయిల్స్, క్రీములు, షాంపూలు మార్చేస్తుంటారు. కానీ ఎన్ని ట్రై చేసినా జుట్టు మాత్రం పెరగడం లేదన్నదని యువత భావన. అయితే ఇప్పుడు బ్యుటిషియన్స్ లెమన్ ఆయిల్ తో జుట్టును ఒత్తుగా పెంచుకోవచ్చని ఓ సరికొత్త సలహా ఇస్తున్నారు. అసలు ఈ లెమన్ అయిల్ ఎలా వాడాలో ఈ కథనంలో తెలుసుకుందాం.. లెమన్ ఆయిల్ తో మీ తల మీద ఉన్న చుండ్రు, ఇతర వ్యర్థాలను తొలగించుకోవచ్చు. ఇక డ్యాండ్రఫ్, పొడి జుట్టును తగ్గించడంతోనూ ఈ ఆయిల్ సహాయపడుతుంది. లెమన్ ఆయిల్ తలలో రక్త రక్తప్రవాహాన్ని పెంచుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. తద్వారా జుట్టు మూలాలకు అవసరమైన పోషకాలు, ఆక్సిజన్ అందుతుందట. లెమన్ ఆయిల్ లో విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో జుట్టు శక్తి మరింత ఇనుమడిస్తుంది.

## మసాజ్ ఎలా చేసుకోవాలి?

లెమన్ ఆయిల్‌ను కొద్దిగా నెయ్యిలో కలపుకోవాలి. ఈ మిశ్రమాన్ని తల మీద 5 నుంచి 10 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. 30 నిమిషాల అలాగే వదిలేసి రసాయనాలు లేని షాంపూతో తల స్నానం చేయాలి. ఇలా నిత్యం వాడటం వల్ల జుత్తు నిగనిగలాడుతుందని నిపుణులు చెబుతున్నారు. లెమన్ ఆయిల్ ను నేరుగా అప్లై చేయెుద్దని.. మిశ్రమంగానే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.



# వర్షా కాలంలో ఈ కూరగాయలు బెస్ట్



వర్షా కాలంలో కొన్ని కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. సహజంగా వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు తరుముకొస్తుంటాయి. చిన్నపిల్లలు ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. అయితే వర్షా కాలంలో కొన్ని రకాల కూరగాయాలు తీసుకోవడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కూరగాయలు పుష్కలంగా పోషకాలను అందిస్తుంటాయి. జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ఈ కూరగాయలు మీరు ఆహారంలో చేర్చుకుంటే వర్షా కాలంలో ఆరోగ్యంగా ఉండడంలో సహాయపడతాయి.



**కాకరకాయ:** రోగనిరోధక శక్తిని పెంచడంలో, కాలేయాన్ని శుభ్రపరచడంలో, రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**ఆనపకాయ:** ఈ కూరగాయలో ఉన్న నీటి శాతం శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు ఇది తేలికగా జీర్ణమవుతుంది.

**పొట్లకాయ:** ఇది మంచి డైటరీ ఫైబర్ అందిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది.

**బచ్చలికూర:** అధిక ఐరన్ కంటెంట్ రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

**మెంతి ఆకులు:** ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడుతుంది.

**మునగకాయలు:** రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మరియు శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**క్యారెట్లు:** బీటా కెరోటిన్, విటమిన్ ఏ మరియు యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, ఇవి దృష్టిని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని ఉంచడం వంటి ప్రయోజనాలు అందిస్తాయి.

**బీట్రూట్:** అధిక ఐరన్ కంటెంట్‌తో రక్తహీనతను నివారించడంలో, మరియు శక్తి స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

**గుమ్మడికాయ:** విటమిన్ ఏ, సీ, ఈ, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది మరియు జీర్ణక్రియకు సహాయపడుతుంది.

**బెండకాయ:** విటమిన్లు ఏ, సీ, ఫోలేట్, మరియు ఫైబర్ ఉన్నంత మాత్రాన ఇది మంచి జీర్ణక్రియను ఉంచుతుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఈ కూరగాయలు మీ వర్షాకాల ఆహారంలో చేర్చుకుంటే, అవి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ఈ సీజన్‌లో ప్రత్యేకమైన రోగనిరోధక ప్రయోజనాలను అందిస్తాయి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

బుధవారం
జూలై-22-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 194

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ధర్నా!

- జాతీయ రహదారి దిగ్బంధం
- విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

సంగారెడ్డి, జూలై 21 (సిరి న్యూస్): ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్ట్‌కి నిరసనగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా హైదరాబాద్‌ముంబై హైవేపై కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన, ధర్నా చేపట్టారు.



2




## మెదక్ గుల్షన్ క్లబ్...

# ఆదాయానికి గండి!?

బడా డిఫాల్టర్ల చేతిలో 74 షట్టర్లు..

తక్కువ అద్దెకు తీసుకుని ఎక్కువకి సబ్‌లీజ్



4

### చారిత్రాత్మక క్లబ్ ఆస్తులు, ఆదాయం అక్రమార్కుల పాలు

- బహిరంగ వేలం వేస్తే నెలకు రూ.లక్షల్లో ఆదాయం
- ఒక్కొక్కరి చేతిలోనే 11, 8, 6 చొప్పున షాపులు
- కనీసం ఎలాంటి చట్టబద్ధమైన అగ్రిమెంట్లూ లేవు
- క్లబ్‌కు రూ. 1,800 మాత్రమే చెల్లిస్తూ బయటి వారికి రూ. 8వేల వరకు అద్దెకు
- మెదక్ మున్సిపాలిటీ తరహాలోనే క్లబ్ షాపులకూ బహిరంగ వేలం వేయాలని డిమాండ్
- ప్రతినెలా రూ. 15 లక్షలకు పైగా ఆదాయం వచ్చే అవకాశం
- ఆర్డీవో అధ్యక్షతన ఉన్నా అడిగే నాథుడే లేడు

మెదక్ పట్టణంలోనే అత్యంత విలువైన, వాణిజ్యపరంగా ప్రాధాన్యత కలిగిన ప్రధాన ప్రాంతంలో ఉన్న చారిత్రాత్మక గుల్షన్ క్లబ్ ఆస్తులు, ఆదాయం ప్రస్తుతం బడా అక్రమార్కుల పాలిట నిత్య నిధిగా మారాయి. ఒకవైపు ఏళ్ల తరబడి అధికారిక పాలకవర్గం లేక, పర్యవేక్షణ కొరవడి క్లబ్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పడుతుంటే.. మరోవైపు క్లబ్‌కు చెందిన స్థలాలు, విలువైన వాణిజ్య సముదాయాలు కొందరి సొంత ఆస్తిలా మారిపోయాయి. క్లబ్ ద్వారా ప్రతినెలా రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి కొందరు కేటుగాళ్లు పక్కా పథకం ప్రకారం గండి కొడుతున్నారు. ఏళ్ల తరబడి క్లబ్ మడిగెలలో వ్యాపారాలు నడుపుకుంటున్న సదరు యజమానులు.. క్లబ్‌కు రూపాయి కూడా అద్దె చెల్లించకుండా బడా డిఫాల్టర్లుగా మారడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరిస్తూ, క్లబ్‌కు రావాల్సిన ఆదాయాన్ని తమ సొంత జేబుల్లో వేసుకుంటున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



3

# సర్వే నెం.1 రోదన.. వినేదేవరు? తీర్చేదెవరు?

- జిన్నారం బాధితులకు 'గుమ్మడిదల'తరహా న్యాయం జరిగేనా? కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్సీ!
- బాధితుల తరపున గలమెత్తిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- కలెక్టర్కు వినతి పత్రం సమర్పణ!
- అన్యాయపు అంచులపై జిన్నారం
- గుండె కోతకు పరిపరి పరిష్కారమేది?
- కాగితాలకే పరిమితమైన హామీలు
- హెచ్ఎండిఏ తెచ్చిన తిప్పలు సరిహద్దులు లేవు ప్లాట్ల ఊసే లేదు!
- రైతు బంధు'బీమా లేక అల్లాడుతున్న రైతాంగం!

# ఫీల్డ్‌కు దూరం.. ఉపకేంద్రాలకు చేరువ

### మెదక్ విద్యుత్ డివిజన్‌లో జేఎల్ఎంల ట్రాన్స్ఫర్ ఉద్యోగ వర్గాల్లో చర్చ

3



- ఫీల్డ్‌లో పనిచేయాల్సిన కొత్త బ్యాచ్ ఉద్యోగులు పైరవీలతో సబ్‌స్టేషన్లకే బదిలీ
- యువ ఉద్యోగులకు మాత్రం సౌకర్యవంతమైన పోస్టింగ్‌లా

మెదక్ జూలై 21 సిరి న్యూస్ మెదక్ ప్రతి నిధి : విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) ఉద్యోగం అంటే గ్రామీణ విద్యుత్ వ్యవస్థకు వెన్నెముకలాంటి బాధ్యత. గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నా, 11 కేవీ లైన్ తెగిపోయినా, వ్యవసాయ ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినా, అర్ధరాత్రి అత్యవసర ఫిర్యాదు వచ్చినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సింది జేఎల్ఎంలే. ఎండ, వాన, తుఫాను, ప్రమాదకర పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతర సేవలందించే బాధ్యత ఈ కేడర్‌పైనే ఉంటుంది.





# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ధర్నా !

- జాతీయ రహదారి దిగ్బంధం - విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

సంగారెడ్డి, జూలై 21 (సిరి న్యూస్): ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్ట్ కి నిరసనగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా హైదరాబాద్‌ముంబై హైవేపై కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన, ధర్నా చేపట్టారు. ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద భారీగా మోహరించారు. జగ్గారెడ్డి పిలుపు మేరకు భారీగా చేరుకున్న కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోదీ డౌన్ డౌన్... రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. అనంతరం పోలీసులు జగ్గారెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంలో పోలీస్ వాహనాన్ని కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు కార్యకర్తలకు నచ్చజెప్పి జగ్గారెడ్డిని తరలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రధాని మోడీ, విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్యకర్తలపై లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. దేశంలో అరాచకత్వ పాలనకు చరమగీతం పాడాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పిలుపునిచ్చారు. వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోపాజీ అనంత కిషన్, పూల సంతోష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకుడికి ఏడాది జైలు రూ. 50 వేల జరిమానా




**తూప్రాన్ జులై 21 సిరి న్యూస్:** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 మే 12న చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ద్వారా వాట్సప్ గ్రూపులలో షేర్ చేసిన కేసులో మంగళవారం నిందితుడికి కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్ పి డి.వి. శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్‌కు చెందిన అరిగే శివకుమార్ డిగ్రీ చదువుతున్నాడు చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను షేర్ చేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు అతని మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా మరో వ్యక్తి పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సృష్టించి అశ్లీల కంటెంట్‌ను ఇతరులకు పంపుతున్నట్లు గుర్తించారు సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో ఐపీ అడ్రస్‌లు ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితుడిని గుర్తించి తూప్రాన్ ఎస్ఐ శివానందం 2025 మే 12న కేసు నమోదు చేయగా అప్పటి సీఐ రంగకృష్ణ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య వాదనలు వినిపించగా సాక్ష్యాధారాలను పరిశీలించిన పోక్సో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సుభావాలి నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించారు ఈ కేసులో ఎస్ఐ విఠల్ కానిస్టేబుల్ కృష్ణ సీడీఓ నాగరాజు చాలా బాధ్యతాయుతంగా పనిచేశారని నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను చూడటం డౌన్‌లోడ్ చేయడం భద్రపరచడం షేర్ చేయడం లేదా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్రమైన నేరమని ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నారుల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సోషల్ మీడియాలో చట్టవిరుద్ధమైన అసభ్యకరమైన కంటెంట్ కనిపించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని చట్టాన్ని ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్ పి.డివి శ్రీనివాసరావు ఆదేశించినట్టు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు.




# బాచేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం !

- న్నారితో పాటు ముగ్గురు మృతి
- ఐదుగురికి తీవ్ర గాయాలు
- సంగారెడ్డి జిల్లా బాచెపల్లిలో ఘటన



కల్హేర్, జూలై 21 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా కల్హేర్-నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్ గ్రామానికి చెందిన వారు తమ బంధువులు విదేశాల నుండి వస్తున్న సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులు, బాధితులు ఎంహెచ్06ఎఎన్ 7306 నంబరు గల స్కార్పియో వాహనంలో బయలుదేరగా కల్హేర్ మండలం బాచెపల్లి వద్దకు రాగా బైక్‌ను తప్పించబోయే క్రమంలో అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో షామీమ్ (50), నదీమ్ (32), అనాబియా (4) అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కల్హేర్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో నవీద్ అనే వ్యక్తిని సంగారెడ్డి లోని వెల్నెస్ ఆసుపత్రికి తరలించగా మిగతా నలుగురిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా కొంతసేపు రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఫీల్డ్‌కు దూరం..ఉపకేంద్రాలకు చేరువ..

- మెదక్ విద్యుత్ డివిజన్‌లో జేఎల్ఎంల ట్రాన్స్ఫర్ ఉద్యోగ వర్గాల్లో చర్చ
- ఫీల్డ్‌లో పనిచేయాల్సిన కొత్త బ్యాచ్ ఉద్యోగులు పైరవీలతో సబ్‌స్టేషన్లకే బదిలీ
- యువ ఉద్యోగులకు మాత్రం సౌకర్యవంతమైన పోస్టింగ్‌లా..






**మెదక్ జూలై 21 సిరి న్యూస్ మెదక్ ప్రతి నిధి :** విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) ఉద్యోగం అంటే గ్రామీణ విద్యుత్ వ్యవస్థకు వెన్నెముక లాంటి బాధ్యత. గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నా, 11 కేవీ లైన్ తెగిపోయినా, వ్యవసాయ ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినా, అర్ధరాత్రి అత్యవసర ఫిర్యాదు వచ్చినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సింది జేఎల్ఎంలే. ఎండ, వాన, తుఫాను, ప్రమాదకర పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతర సేవలందించే బాధ్యత ఈ కేడర్‌పైనే ఉంటుంది.

అయితే మెదక్ విద్యుత్ డివిజన్ పరిధిలో ఇటీవల జేఎల్ఎంల పోస్టింగ్‌ల వ్యవహారం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2020, 2023 బ్యాచ్‌లకు చెందిన కొత్తగా నియమితులైన కొందరు జేఎల్ఎంలు గ్రామాలు, మండలాల్లో ఫీల్డ్ విధులు నిర్వహిస్తూ అనుభవం సంపాదించాల్సిన దశలో ఉండగానే, ఫీల్డ్ నుంచి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు బదిలీలు చేయించుకుని అక్కడే విధులు నిర్వహిస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొందరు ఉద్యోగులు ఈ బదిలీలు వివిధ స్థాయిల్లో పైరవీల ఫలితంగా జరిగాయని చర్చించుకుంటున్నప్పటికీ, ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

శాఖలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగుల అభిప్రాయం ప్రకారం, జేఎల్ఎం ఉద్యోగంలో తొలి సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. ఈ కాలంలో గ్రామీణ ఫీల్డ్‌లో పనిచేస్తేనే లైన్ నిర్వహణ, ఫాల్ట్‌ల గుర్తింపు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, భద్రతా నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పెరుగుతుంది. అలాంటి అనుభవం సంపాదించాల్సిన యువ ఉద్యోగులు ఫీల్డ్ నుంచి ఉపకేంద్రాలకు వెళ్లడం శాఖ పనితీరుపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మరోవైపు, రెండు మూడు దశాబ్దాలుగా శాఖలో పనిచేస్తున్న పలువురు సీనియర్ జేఎల్ఎంలు, లైన్‌మెన్‌లు వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ ఇప్పటికీ గ్రామాల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారని ఉద్యోగులు చెబుతున్నారు. మారుమూల గ్రామాలు, వ్యవసాయ ఫీడర్లు, రాత్రిపూట ఫాల్ట్‌లు, వర్షాలు, ప్రమాదకర పరిస్థితుల్లోనూ వారు సేవలు అందిస్తుండగా, కొత్తగా నియమితులైన కొందరు యువ ఉద్యోగులు మాత్రం ఉపకేంద్రాల్లో కొనసాగడం ఉద్యోగ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

మెదక్ డివిజన్ పరిధిలో గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో ఫీల్డ్ సిబ్బందిపై పనిభారం కూడా ఎక్కువగానే ఉంది. విద్యుత్ తీగలు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లైన్ బ్రేక్‌డౌన్‌లు, అత్యవసర మరమ్మతులు వంటి బాధ్యతలు పూర్తిగా ఫీల్డ్ సిబ్బందిపైనే ఉంటాయి. ఇలాంటి సమయంలో ఫీల్డ్‌లో పనిచేసే యువ ఉద్యోగుల సంఖ్య తగ్గితే మిగిలిన సిబ్బందిపై అదనపు పనిభారం పడటమే కాకుండా, ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరిగే అవకాశం ఉందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

పోస్టింగ్‌లు, బదిలీలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, సీనియారిటీ, శాఖ అవసరాలు, ఆరోగ్య పరిస్థితి, ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి. ముఖ్యంగా కొత్తగా నియమితులైన జేఎల్ఎంలు కొంతకాలం తప్పనిసరిగా ఫీల్డ్‌లో సేవలందించిన తర్వాతే ఉపకేంద్రాలకు అవకాశం కల్పించే విధానాన్ని అమలు చేయాలని పలువురు సూచిస్తున్నారు.గ్రామీణ విద్యుత్ సేవలకు ఫీల్డ్ సిబ్బందే ప్రధాన బలం. అందువల్ల ఫీల్డ్‌లో పనిచేయాల్సిన కొత్త జేఎల్ఎంలు పెద్ద సంఖ్యలో ఉపకేంద్రాలకు బదిలీ అవుతున్నారనే ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్న చర్చపై మెదక్ విద్యుత్ డివిజన్ ఉన్నతాధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించి, పోస్టింగ్‌లలో పారదర్శకత పాటిస్తే శాఖలో నెలకొన్న సందేహాలకు తెరపడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సర్వే నెం.1 రోదన..వినేదేవరు? తీర్చేదెవరు?

- అన్యాయపు అంచులపై జిన్నారం
- గుండె కోతకు పరిపరి పరిష్కారమేది?
- అధికారుల నిర్లక్ష్యం సర్వే నెం.1
- బాధితులకు శూన్య అస్తమేనా?
- మాటల ప్రభుత్వం మూగబోయిన న్యాయం
- జిన్నారంలో ఇంకెన్నాళ్లీ నాటకం?
- ప్రజా ప్రతినిధులు ఎక్కడ?
- సర్వే నెం.1 బాధితుల కన్నీళ్లు కనిపించడం లేదా?
- కాగితాలకే పరిమితమైన హామీలు
- జిన్నారంలో క్షేత్రస్థాయి నిజాలివే
- హెచ్ఎండిఏ తెచ్చిన తిప్పలు సరిహద్దులు లేవు ప్లాట్ల ఊసే లేదు!
- జిన్నారం బాధితులకు 'గుమ్మడిదల' తరహా న్యాయం జరిగేనా? కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్సీ!
- బాధితుల తరపున గలమెత్తిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి
- కలెక్టర్కు వినతి పత్రం సమర్పణ!
- గత ప్రభుత్వం నిర్ణయం నేటికీ తీరని రైతుల రోదన!
- ప్రభుత్వాలు మారిన మారని రైతుల తలరాత
- పేరు తీసేశారు సంక్షేమం తుంచేశారు!
- రైతు బంధు 'బీమా లేక అల్లాడుతున్న రైతాంగం!





**జిన్నారం జూలై 21 సిరి న్యూస్** జిన్నారం మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 1 కి సంబంధించిన 150 ఎకరాల భూ బాధితులైన రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, భూ బాధితులు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ జిన్నారం రైతులు దశాబ్ద కాలం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభు త్వంలో సర్వే నంబర్ 1 భూములను హెచ్ఎండిఏ కి కేటాయించినప్పటికీ నేటి వరకు రైతులకు ఎలాంటి ప్లాట్లు, లేదా సరిహద్దులు కేటాయించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. సర్వే నంబర్ 1 ని ధరణి పోర్టల్ నుండి తొలగించడం వల్ల గత నాలుగేళ్ల నష్టం, రైతుబంధు, రైతు బీమా, వంటి కీలకమైన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక,రైతుల పొట్టగొట్టిన అధికారుల లోపాలు, గత ప్రభుత్వం నిర్ణయాలపై మండిపడ్డాడు. గుమ్మడిదల తరహాలో ఎకరానికి రూ. 60 లక్షల నష్టపరిహారంతో పాటు 100 చదరపు గజాల ఇంటి ప్లాట్ ను అర్హులైన రైతులందరికీ అందించేలా ప్రభుత్వానికి తక్షణమే సానుకూల నివేదిక పంపాలని కలెక్టర్ ను కోరాను అని తెలిపారు. సంపూర్ణ న్యాయం జరిగే వరకూ అవసరమైన అన్ని స్థాయిలోనూ పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం




## మెదక్ గుల్షన్ క్లబ్...

# ఆదాయానికి గండి!?

### చారిత్రాత్మక క్లబ్ ఆస్తులు, ఆదాయం అక్రమార్కుల పాలు








మెదక్ పట్టణంలోనే అత్యంత విలువైన, వాణిజ్యపరంగా ప్రాధాన్యత కలిగిన ప్రధాన ప్రాంతంలో ఉన్న చారిత్రాత్మక గుల్షన్ క్లబ్ ఆస్తులు, ఆదాయం ప్రస్తుతం బడా అక్రమార్కుల పాలిట నిత్య నిధిగా మారాయి. ఒకవైపు ఏళ్ల తరబడి అధికారిక పాలకవర్గం లేక, పర్యవేక్షణ కొరవడి క్లబ్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పడుతుంటే.. మరోవైపు క్లబ్‌కు చెందిన స్థలాలు, విలువైన వాణిజ్య సముదాయాలు కొందరి సొంత ఆస్తిలా మారిపోయాయి. క్లబ్ ద్వారా ప్రతినెలా రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి కొందరు కేటుగాళ్లు పక్కా పథకం ప్రకారం గండి కొడుతున్నారు. ఏళ్ల తరబడి క్లబ్ మడిగెలలో వ్యాపారాలు నడుపుకుంటున్న సదరు యజమానులు.. క్లబ్‌కు రూపాయి కూడా అద్దె చెల్లించకుండా బడా డిఫాల్టర్లుగా మారడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరిస్తూ, క్లబ్‌కు రావాల్సిన ఆదాయాన్ని తమ సొంత జేబుల్లో వేసుకుంటున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- బహిరంగ వేలం వేస్తే నెలకు రూ.లక్షల్లో ఆదాయం
- ఒక్కొక్కరి చేతిలోనే 11, 8, 6 చొప్పున షాపులు
- కనీసం ఎలాంటి చట్టబద్ధమైన అగ్రిమెంట్లూ లేవు
- క్లబ్‌కు రూ.1,800 మాత్రమే చెల్లిస్తూ బయటి వారికి రూ.8వేల వరకు అద్దెకు
- మెదక్ మున్సిపాలిటీ తరహాలోనే క్లబ్ షాపులకూ బహిరంగ వేలం వేయాలని డిమాండ్
- ప్రతినెలా రూ.15 లక్షలకు పైగా ఆదాయం వచ్చే అవకాశం
- ఆర్డీవో అధ్యక్షతన ఉన్నా అడిగే నాథుడే లేదు

**బడా డిఫాల్టర్ల చేతిలో 74 షట్టర్లు..**

**తక్కువ అద్దెకు తీసుకుని ఎక్కువకి సబ్‌లీజ్**

### ఒక్కొక్కరి వద్ద పదుల సంఖ్యలో షాపులు.. సబ్‌లీజ్‌తో దోపిడీ

గుల్షన్ క్లబ్‌కు చెందిన ఏకంగా 74 షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలు (షట్టర్లు) కొందరి చేతుల్లోనే బందీగా మారాయి. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వీటిని గతంలో కేటాయించుకున్నారు. ప్రస్తుతం ఒక్కో వ్యక్తి వద్ద ఏకంగా 11 మడిగెలు, మరొకరి వద్ద 8, ఇంకొకరి వద్ద 6 మడిగెలు ఉండగా.. చాలామంది ఒకటి లేదా రెండు షెటర్లను తమ సంపూర్ణ ఆధీనంలో ఉంచుకున్నారు. అత్యంత విస్తుపోయే విషయమేమిటంటే.. ఈ మడిగెలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి వద్ద కనీసం అగ్రిమెంట్లు కూడా లేకపోవడం.. క్లబ్ నిబంధనల ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి అద్దె పెంచాల్సి ఉన్నా ఆ నిబంధనను పూర్తిగా పక్కనబెట్టేశారు. ప్రస్తుతం క్లబ్‌కు నామమాత్రంగా రూ.1,800 నుండి రూ.2వేలు మాత్రమే చెల్లిస్తూ.. అదే షాపులను వేరే వ్యాపారులకు రూ.7,500 నుండి రూ.8,000 వరకు అద్దెకు ఇస్తూ (సబ్‌లీజ్) నెలకు లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని అక్రమంగా ఆర్జిస్తున్నారు.

### ఓపెన్ ఆక్షన్ వేస్తే.. రూ.లక్షల్లో ఆదాయం

మెదక్ మున్సిపాలిటీకి చెందిన షట్టర్లను ఇటీవల పారదర్శకంగా బహిరంగ వేలం వేయడం ద్వారా మున్సిపాలిటీకి లక్షలాది రూపాయల ఆదాయం సమకూరిన విషయాన్ని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అదే పరిగణనలోకి తీసుకుని గుల్షన్ క్లబ్ షట్టర్లను కూడా తక్షణమే బహిరంగ వేలం వేయాలని క్లబ్ ప్రాథమిక సభ్యులు, మెదక్ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం మెదక్ పట్టణంలో ఉన్న వాణిజ్య డిమాండ్‌ను బట్టి చూస్తే, గుల్షన్ క్లబ్ షాపులను బహిరంగంగా వేలం వేస్తే ఒక్కో షెటర్‌కు నెలకు రూ.20వేల నుండి రూ.25వేల వరకు పాడేందుకు వ్యాపారులు సిద్ధంగా ఉన్నారు. ఉదాహరణకు 74 షాపులను రూ.20,000 చొప్పున లెక్కగట్టినా క్లబ్‌కు ప్రతినెలా దాదాపు రూ.14.80 లక్షల నుండి రూ.15 లక్షలకు పైగా భారీ ఆదాయం సమకూరుతుంది. ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం వస్తే క్లబ్‌లో క్రీడాకారులకు, సభ్యులకు ఎన్నో ఆధునిక సదుపాయాలు కల్పించడంతో పాటు పట్టణంలో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది.

### అధికారులు మౌనం వీడి ఆస్తులను కాపాడాలి

నాటి సుభాష్ ఎన్నుకోబడ్డ సమయానికి క్లబ్‌లో 362 మంది సభ్యులు ఉండగా.. హోదా రీత్యా మెదక్ ఆర్డీవో ప్రెసిడెంట్‌గా, డీఎస్పీ ఎక్స్ అఫీషియో వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వ్యవస్థను ఆర్డీవో స్థాయిలో ఉండి కూడా కనీసం పట్టించుకోకపోవడం, ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు నిర్వహించకపోవడం, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా స్పందించకపోవడం శోచనీయమని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడమే ఈ అక్రమార్కులకు కొండంత అండగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో తక్షణమే జోక్యం చేసుకుని గుల్షన్ క్లబ్ షాపుల పాత బకాయిలను వసూలు చేయాలని, విత్‌ఔట్ అగ్రిమెంట్‌తో నడుస్తున్న షాపులను రద్దు చేసి వెంటనే బహిరంగ వేలం నిర్వహించాలని, కోట్లాది రూపాయల విలువైన క్లబ్ ఆస్తులను కాపాడాలని సభ్యులు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు.